సూర్య
అనంతపురం జిల్లా | శ్రీ సత్యసాయి జిల్లా
మంగళవారం | 30 జనవరి 2024 | పేజీలు 11

స్పందన పిటీషన్లకు నిర్ణీత వ్యవధిలో

# పరిష్కారం చూపండి

జిల్లా పోలీసు కార్యాలయం స్పందనకు 148 పిటీషన్లు

జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్

జిల్లాలో ప్రతీ సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమం పిటీషన్లకు ప్రాధాన్యతగా నిర్ణీత గడువులో పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ సోమవారం నిర్వహించిన " స్పందన " కార్యక్రమానికి మరియు గ్రామ సచివాలయాల ద్వారా( జూమ్ ద్వారా) కలిపి మొత్తం 148 పిటీషన్లు స్వీకరించారు. స్పందన కార్యక్రమానికి విచ్చేసిన ప్రతీ పిటీషనర్ తో జిల్లా ఎస్పీ మాట్లాడారు. జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి స్పందన పిటీషన్లకు పరిష్కారం చూపాలని ఎస్పీ గారు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమం లో ఎస్బీ సి.ఐ ఇందిర, తదితరులు పాల్గొన్నారు.



# తేనగల్లులో విషాదం..

పేలిన రెండు గ్యాస్ సిలిండర్లు

ఆరుగురికి తీవ్రగాయాలు, ఒకరి పరిస్థితి విషమం

రెండు ఇండ్లు నేల మట్టం

కుందుర్పి, మేజర్ న్యూస్ :

మండల పరిధిలోని తేనగల్లు గ్రామంలో ఒక ఇంటిలో రెండు గ్యాస్ సిలిండర్లు పేలి రెండు ఇండ్లు నేలమట్టం కాగా ఆరుగురు గాయపడిన సంఘటన సోమ వారం చోటుచేసుకుంది. తేనగల్లు గ్రామం లో ముస్తఫా ఇంట్లో ఉదయం పదిగంటల సమయంలో పెద్దఎత్తున శబ్దం రావడంతో తేనగల్లు గ్రామం ఉలిక్కిపడింది. ప్రజలం దరూ తమ ఇళ్ల నుండి బయటకువచ్చి ఏం జరిగిందో నని చుట్టూ చూసే సమ యానికి అదే గ్రామానికి చెందిన ముస్తఫా ఇంటి ముందు పెద్దఎత్తున దట్టమైన పొగలు కమ్ముకున్నాయి. ప్రజలు అక్కడికి చేరుకునే సమయానికి అక్కడ ఉన్న రెండుఇళ్ళు నేలమట్టం కాగా పలువురు గాయపడ్డారు. మట్టి పెల్లల

మిగతా 02

అర్జీలను వేగంగా

# పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి



అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :

అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి అర్జీలను స్వీకరించారు.ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, నగర పాలక సంస్థ కమిషనర్ మేఘస్వరూప్, జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, ఆర్డీఓ గ్రంధి వెంకటేష్, సమగ్ర శిక్ష ఏపిసి వరప్రసాద్, డిప్యూటీ కలెక్టర్ ఆనంద్, డిఎల్డిఓ ఓబులమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి 450 అర్జీలను స్వీకరించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్పందన గ్రీవెన్స్ అర్జీలను ఎలాంటి ఆలస్యం కాకుండా సకాలంలో వేగవంతంగా పరిష్కరించాలన్నారు. అర్జీల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదని, పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు అర్జీలను పరిష్కరించాలని ఆయా శాఖల జిల్లా అధికా రులను ఆదేశించారు. నాణ్యతగా అర్జీలను పరిష్కరించడం అత్యంత కీలకమని, రీఓపెన్ కాకుండా అర్జీలకు పరిష్కారం చూపించాల న్నారు. పెండింగ్ ఉన్న అర్జీలను అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఓ అశోక్ కుమార్ రెడ్డి, డిఆర్డిఏ పిడి నరసింహారెడ్డి, డ్వామా పీడీ వేణుగోపాల్ రెడ్డి, వెప్మా పీడీ విజయలక్ష్మి, వ్యవసాయ శాఖ జెడి ఉమామ హేశ్వరమ్మ, సోషల్ వెల్ఫేర్ జెడి మధుసూదన్ రావు, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, ఎల్డిఎం సత్యరాజ్, డీపీఓ ప్రభాకర్ రావు, డిఎంహెచ్ఓ డా.ఈబి. దేవి, డిసిహెచ్ఎస్ డా. పాల్ రవికుమార్, జిల్లా ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.వెంకటే శ్వరరావు, హెచ్.ఎల్.సి ఎస్ఈ రాజశేఖర్, హెచ్ఎన్ఎల్ఎస్ ఎస్ఈ దేశే నాయక్, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, ఆర్అండ్ బి ఎస్ఈ ఓబుల్ రెడ్డి, డిటిడబ్ల్యువో రామాంజనేయులు, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి రసూల్, హార్టికల్చర్ డిడి రఘునాథ రెడ్డి, ఏపీఎంఐపి పిడి ఫిరోజ్ ఖాన్, బిసి కార్పొరేషన్ ఈడీ సుబ్రహ్మ ణ్యం, స్పందన తహసీల్దార్ మారుతి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు బాలాజీ, పుణ్యవతి, ఈశ్వరయ్యశెట్టి, విశ్వనాథ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



నాసిరకం కళింగర విత్తనాలతో

# రైతులను నట్టేట ముంచిన రేవతి ఫెర్టిలైజర్స్

రైతులకుఎకరాకు లక్షరూపాయలు పరిహారం ఇవ్వాలి

ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా

అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :

నార్పల మండలం బండ్లపల్లి గ్రామంలో 8 మంది రైతులు సుమా రు 25 ఎకరాలలో అప్పులు చేసి కలింగర పంట సాగు చేశారని, అనంతపురం రేవతి ఫర్టిలైజర్స్ షాపులో మ్యాక్స్ కంపెనీ బిఎస్ ఎఫ్ విత్తనాలు తీసుకొని పంట సాగు చేస్తే నాసిరకం విత్తనాల వల్ల పంట పూర్తిగా దెబ్బతిన్నది ఎకరాకు లక్ష రూపాయలు వరకు పెట్టుబడి పెట్టి రైతుల నష్టపోయామని మాకు నష్టపరి హారం ఇవ్వాలని రేవతి ఫర్టిలైజర్ ముందు రైతులు ధర్నా చేశారు.స్థానిక వ్యవసాయ శాఖ అధికారులు ఎడిఎ ఎం. రవి మండల వ్యవసాయ అధికారి వచ్చి రికార్డులు స్వాధీనం చేసుకో వడం జరిగిందని పోలాలు పరిశీలించిమీకు న్యాయం చేస్తామని అధికారులు చెప్పడంతో రైతుల ఆందోళన విరమించారు.ఈ సందర్భంగా ఎపి రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఎకరాకు లక్షరూపాయలు పెట్టుబడి పెడితే ఎకరాకు 20 టన్నులు పైగా దిగుబడి రావాలసిఉంటే కనీసం 2నుండి 5 క్వింటాళ్లు

మిగతా 02

ఇళ్ల పట్టాల పేరుతో

# ప్రభుత్వ భూమిని అమ్మేశారు

- అధికారుల అండతో స్థలాలను దౌర్జన్యంగా లాక్కున్నారు
- ఎమ్మెల్యే ధన దాహానికి అధికారులు బలి అవుతున్నారు
- గవర్నర్ కు ఫిర్యాదు చేస్తా
- మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ



పుట్టపర్తి మజర్ న్యూస్:

ధర్మవరం నియోజకవర్గం పరిధిలోని ముదిగుబ్బ మండలంలో దాదాపు 122 ఎకరాల ప్రభుత్వ భూమిని ఇళ్ల పట్టాలుగా మార్చి ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి, ధర్మవరం ఆర్డీవో, ముదిగుబ్బ తాసిల్దార్ లు ప్లాట్లుగా మార్చి అమ్మివేస్తున్నారని ధర్మవరం మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ పేర్కొన్నారు. సోమవారం ధర్మవరం నియోజకవర్గంలోని భూ అక్రమణాలపై సత్యసాయి జిల్లా కలెక్టర్ అరుణ్ బాబుకు గోనుగుంట్ల సూర్యనారాయణ ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతులను బెదిరించి వారు సాగు చేసుకుంటున్న భూములను దౌర్జన్యంగా లాక్కొని, వారితో సంతకాలు చేయించుకొని ఆ భూములలో ప్లాట్లు వేసి అమ్ముతూ వందల కోట్లు సంపాదిస్తున్నారన్నారు. ఈ విషయంపై వివరాలతో కలెక్టర్ కు ఫిర్యాదు చేశామని, ఈ విషయంపై త్వరలో గవర్నర్ కు కూడా ఫిర్యాదు చేస్తామన్నారు.

మిగతా 03

పెనుకొండ తెదేపా బరిలో

# త్రిముఖ పోటీ?



పెనుకొండ, మేజర్ న్యూస్ :

శ్రీ సత్యసాయి జిల్లా తెదేపా కంచు కోటలలో ఒకటైన పెనుకొండ లో వైసీపీ తరఫున కళ్యాణదుర్గం నుండి ఉషశ్రీ చరన్ను సమన్వయకర్తగా ఎంపిక చేయగా తెలుగుదేశం పార్టీ బరిలో ముగ్గురు టికెట్ కోసం పోరాడుతున్నారు.

మిగతా 4లో

## బిజెపిలో చేరిన 20 కుటుంబాలు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నచ్చి, పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలకు ఆకర్షితులై కూడేరు మండలం ముద్దులాపురం గ్రామానికి చెందిన 20 కుటుంబాలు సోమవారం అనంతపురం లోని బిజెపి జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు, ఉరవకొండ ఇన్చార్జి కొనకొండ్ల రాజేష్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో ఓబులేసు ,ఆదినారాయణ, లక్ష్మీనారాయణ, భరత్ ప్రసాద్ తదితర 20 మంది ఉన్నారు. బిజెపి కూడేరు మండల ప్రధాన కార్యదర్శిగా ముద్దలాపురం గ్రామానికి చెందిన సుధాకర్ స్వామిని జిల్లా అధ్యక్షుడు సంధి రెడ్డి శ్రీనివాసులు నియమించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి, విశ్వనాథ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కిరణ్ కుమార్ గౌడ్, లక్ష్మీనారాయణ ,వెంకటేష్ నాయక్, మేఘనాథ్ మాలపాటి హరి, వన్నూరు స్వామి మనోహర్ తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.



## నాసిరకం కళింగర విత్తనాలతో రైతులను నట్టేట ముంచిన రేవతి ఫర్టిలైజర్స్

మొదటి పేజీ తరువాయి

కూడా రాకపోవడంతో తెచ్చిన అప్పులు ఎలా కట్టాలో అని దిక్కుతోచని పరిస్థితులలో రైతులు ఉన్నారాన్నారు. వ్యవసాయ ఉద్యానశాఖ అధికారులు నాసిరకం,ఎక్స్ ఫైర్ అయిన విత్తనాలు అమ్మిన రేవతి పర్టిలైజర్స్ లైసెన్స్ రద్దు చేసి నష్టపోయిన రైతులకు ఎకరాకు లక్షరూపాయలు నష్ట పరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవాలని లేని ఎడల పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో పండ్ల తోటల రైతుసంఘం జిల్లా కార్యదర్శి వి శివారెడ్డి ,దళిత సంఘం నాయకులు ఆనంద్ ,బాధిత రైతులు వెంకటనారాయణ రెడ్డి, మల్లేశ్వరమ్మ , లక్ష్మీనారాయణ, మధుసూధన్ రెడ్డి, మల్లిరెడ్డి ,రామక్రిష్టరెడ్డి ,రంగారెడ్డి, కుళ్లాయి రెడ్డి పాల్గొన్నారు.

### 30న జరిగే సర్పంచుల నిరసన దీక్షలు

## జయప్రదం చేయండి



**శింగనమల మేజర్ న్యూస్:** మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా జనవరి 30వ తారీకు ఉమ్మడి అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చౌక్ లో సర్పంచుల నిరసన దీక్ష చేపడుతున్నట్లు సర్పంచుల సంఘం కార్య నిర్వాహక కార్యదర్శి , జిల్లా ఇన్చార్జ్ డేగల కృష్ణమూర్తి, ఉమ్మడి అనంతపురం జిల్లా సర్పంచ్ల సంఘం అధ్యక్షులు గోనుగుంట్ల భూషణ్, పంచాయతీ ఛాంబర్ జిల్లా అధ్యక్షులు వేలురి రంగయ్య తెలిపారు. సోమవారం డేగల కృష్ణమూర్తి మాట్లాడుతూపంచాయతీ రాజ్ చాంబర్, సర్పంచుల సంఘం అధ్యక్షులు వై.వి.బి రాజేంద్రప్రసాద్, రాష్ట్ర పంచాయతీ రాజ్ ఛాంబర్ ప్రధానకార్యదర్శి బిర్రు ప్రతాప్ రెడ్డి వానపల్లి లక్ష్మీ ముత్యాలరావుల ఆదేశాల మేరకు రాష్ట్ర పంచాయతీ కార్యనిర్వాహక కార్యదర్శి అనంతపురం జిల్లా ఇంచార్జి డేగల క్రిష్ణమూర్తి , ఉమ్మడి అనంతపురం జిల్లా సర్పంచ్ ల సంఘము అధ్యక్షులు గోనుగుంట్ల భూషణ్ ,పంచాయతీరాజ్ ఛాంబర్ అనంతపురం జిల్లా అధ్యక్షులు వేలూరి రంగయ్య ఆధ్వర్యంలో దీక్ష చేస్తున్నట్లు తెలిపారు.

గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్య సాధనే లక్ష్యంగా 73 74 రాజ్యాంగ సవరణలోని ఆర్టికల్ 243జీ 11వ షెడ్యూల్లో పేర్కొన్న 29 అంశాలలోని నిధులు విధులు అధికారాలను,స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులైన సర్పంచ్ ఎంపీటీసీ జడ్పిటిసి ఎంపీపీ మరియు జిల్లా పరిషత్ చైర్మన్ లకు బదలాయించి గ్రామపంచాయతీ ,మండల పరిషత్తులు ,జిల్లా పరిషత్తులను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. సర్పంచులు 16 డిమాండ్లను మహాత్మా గాంధీ వర్ధంతి రోజైన జనవరి 30వ తారీకు ఉమ్మడి అనంతపురం జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం దగ్గరలో ధర్నా చౌక్ లో ఏర్పాటుచేసిన నిరసన దీక్షలో రాజకీయాలకతీతంగా జిల్లాలోని సర్పంచులు ,ఎంపీటీసీలు నిరాహార దీక్ష చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి కనువిప్పు కలిగే విధంగా నిరాహార దీక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేసి నిధులు విధులు అధికారాల సాధనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## చిన్న జలాలపురంలో సిపిఐ నూతన కమిటీ ఎంపిక

**శింగనమల మేజర్ న్యూస్ :** శింగనమల మండల పరిధిలోని చిన్న జరాలపురం, నాగలగుడం తండా, గ్రామాలలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి నారాయణస్వామి ఆధ్వర్యంలో సోమవారం సిపిఐ గ్రామ కమిటీని ఎన్ను కొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో సిపిఐ పార్టీని బలోపేతం చేసేందుకు నూతన శాఖలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు, పార్టీకి శాఖలు పట్టుకొమ్మల్లా%శీ%టివని తద్వారా పార్టీ బలపడుతుందన్నారు, ప్రజా సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కరుణ, చంద్రశేఖర్, శాఖ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



### హామీ పత్రాలున్న లబ్ధిదారులకు

## ఇంటి పట్టాలు ఇవ్వాలని ఆందోళన



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలో ఇల్లు లేని నిరుపేదలను గుర్తించి గత ప్రభుత్వం ఇంటి పట్టాలను మంజూరు చేసిందని, సేకరించిన భూమిలో కొంత న్యాయస్థానం వివాదంలో ఉన్న కారణంతో పట్టాల స్థానంలో హామీ పత్రాలను పంపిణీ చేసిన ప్రభుత్వ యంత్రాంగం ఇంతవరకు వారికి నివాస స్థలాలు చూపకుండా నిర్లక్ష్య ధోరణి ప్రదర్శించడం దుర్మార్గమని లబ్ధిదారులు వాపోయారు. హామీ పత్రాలు ఉన్న ప్రతి ఒక్కరికి తక్షణమే నివాస స్థలాలను చూపించాలని డిమాండ్ చేస్తూ లబ్ధిదారుల తరఫున పంచాయితీ వార్డు సభ్యులు నిరంజన్ గౌడ్, మాజీ వార్డు సభ్యులు వెంకటేశులు స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల పక్షాన పంచాయతీ గౌరవ సభ్యులు నిరంజన్ గౌడ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం మంజూరు చేసిన మూడు వేల పైచిలుకు పట్టాలు నకిలీవని, ప్రస్తుత వైకాపా ప్రభుత్వం వాటి స్థానంలో హామీ పత్రాలు మంజూరు చేసినట్లు గుర్తు చేశారు. అయితే హామీ పత్రాలు ఉన్న మెజార్టీ లబ్ధిదారులకు నివాస స్థలాలను చూపించి, మిగతా వారికి ( 560 మంది) సేకరించిన భూమి కోర్టు వివాదం ఉందన్న కారణంతో దాదాపు రెండేళ్ల కాలంగా కాలయాపన చేస్తున్నట్లు మండిపడ్డారు. ఇటీవలే హామీ పత్రాలు ఉన్న కొందరి లబ్ధిదారులకు నివాస స్థలాలకు సంబంధించి పట్టాలు మంజూరు చేసిందని, అయితే మిగిలిన హామీ పత్రాలు కలిగిన నిజమైన నిరుపేదల పరిస్థితి ఏమిటని నాయకులు ప్రశ్నించారు. ఇటీవల పట్టాల పంపిణీలో అధికారులు నిబంధనలు పాటించలేదని ఆరోపించారు. హామీ పత్రాలు ఉన్న లబ్ధిదారుల వివరాలను ప్రకటించాలని, వారికి సరిపడే భూమి అందుబాటులో ఉందో లేదో అన్న అయోమయం లబ్ధిదారుల్లో నెలకొందని అనుమానం వ్యక్తం చేశారు. పట్టాల పంపిణీ లో రెవెన్యూ అధికారులు పారదర్శకత పాటించలేదని విమర్శించారు. హామీ పత్రాలు ఉన్న లబ్ధిదారుల్లో అధిక శాతం వితంతువులు ఉన్నారని వారికి వెంటనే నివాస స్థలాలు చూపాలని డిమాండ్ చేశారు. సంబంధిత వినతి పత్రాన్ని తహశీల్దార్ శ్రీధర్ మూర్తికి అందజేశారు. హామీ పత్రాలు ఉన్న లబ్ధిదారులకు సాధ్యమైనంత త్వరలో న్యాయం చేస్తామని తాసిల్దార్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## తేనగల్లులో విషాదం..

మొదటి పేజీ తరువాయి

కింద పడికాలిన గాయాలతో ఉన్న సిదేశ్వర్ ను స్థానికులు బయటికి తీసి చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరిలించారు. స్వల్ప గాయాలకు ఉన్న చౌడన్న, నారాయణస్వామి, రామాంజనేయులు, మారుతి, భీమరాజులను స్థానిక ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న అడిషనల్ ఎస్పీ జయరాంరెడ్డి, కళ్యాణదుర్గం డిఎస్పి శ్రీనివాసులు, రూరల్ సీఐ నాగరాజు, స్థానిక ఎస్ఐ వెంకటస్వామి వారి సిబ్బంది. ఘటన స్థలానికి చేరుకొని సిలిండర్లు పేలడానికి దారి తీసిన పరిస్థితులపై పోలీసులు ఆరా తీస్తున్నారు.



## కలిసికట్టుగా పని చేద్దాం...

### టిడిపి,జనసేన కూటమిని గెలిపించుకుందాం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** కలిసికట్టుగా పనిచేసి వచ్చే ఎన్నికల్లో టిడిపి జనసేన కూటమి గెలిపించుకుంటామని జనసేన జిల్లా ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి తెలిపారు.అనంతపురం నియోజకవర్గంలో నగరానికి చెందిన ప్రముఖ రాజకీయ నాయకులు ,జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సమక్షంలో ఇటీవల జనసేన పార్టీలోకి చేరిన ప్రముఖ కాంట్రాక్టర్ కాయగుర్ల లక్ష్మీపతి, సీనియర్ లెక్చరర్ గుత్తి మధుసూదన్ , రాజకీయ ప్రముఖులు వెన్నెల కృష్ణ , బలిజ సంఘం ప్రతినిధులు పేరూరు శ్రీనివాస్ స్వగృహాలకు జయరాం రెడ్డి సోమవారం వెళ్లి పుష్పగుచ్చాలు అందజేసి శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా వారు వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో అందరం క్షేత్రస్థాయిలో సమిష్టిగా, కలిసికట్టుగా పనిచేసే "జనసేన – టిడిపి" ఉమ్మడి అభ్యర్థిని గెలిపించాలని చర్చించారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం బ్రాంచ్ 7లో పర్వీన్ మేడం అధ్యక్షతన డయాబెటిస్ అవేర్నెస్ లో భాగంగా వ్యాస రచన పోటీ నిర్వహించారు. దీనిలో భాగంగా పిల్లలకు డయాబెటిస్ పై పూర్తి అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా మొదటి బహుమతి 3,రెండవ బహుమతి 3, మూడవ బహుమతి నలుగురు కైవసం చేసుకున్నారు. ఇందులో పాల్గొన్న ఎనిమిది మంది పిల్లలకు పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు ఏ జీ ఎం సుబ్బారెడ్డి అందజేసి అభినందనలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో డీన్ చంద్రమోహన్ పాఠశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.



## పంటలు దెబ్బతిన్న రైతులకు ప్రభుత్వం పరిహారం అందించి ఆదుకోవాలి

### సిపిఎం ఏపీ రైతు సంఘం డిమాండ్

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** గత ఏడాది వ్యవసాయ సీజన్ లో తీవ్ర వర్షాభావం నెలకొనడంతో రైతులు ఖరీఫ్, రబీ సీజన్లో సాగుచేసిన అన్ని రకాల పంటలు దిగుబడులు కోల్పోయి పెట్టుబడులు కూడా రాలేదని, ప్రభుత్వం వారికి పరిహారం అందించి ఆదుకోవడం లో నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తుందని, వెంటనే పరిహారం ప్రకటించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని సిపిఎం ఏపీ రైతు సంఘం ప్రతినిధులు రంగారెడ్డి, బాల రంగయ్య డిమాండ్ చేశారు. సోమవారం స్పందన కార్యక్రమంలో భాగంగా స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత ఏడాది కనీసం సగటు వర్షపాతం నమోదు కాలేదని, దీంతో ఖరీఫ్, రబీ సీజన్లో సాగుచేసిన వేరుశనగ, కంది, మిరప, పప్పు సెనగ, మొక్కజొన్న, పొద్దు తిరుగుడు అన్ని రకాల పంటలు దెబ్బతిని దిగుబడులు కూడా దక్కలేదని గుర్తు చేశారు. జిల్లా వ్యాప్తంగా పంట నష్టం పరిహారం అంచనాలను సిద్ధం చేసి అధికారులు ప్రభుత్వానికి నివేదించినట్లు తెలిపారు. ఇంతవరకు జగన్ ప్రభుత్వం రైతులను ఆదుకోవడంలో పూర్తిగా వైఫల్యం చెందినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే పరిహారం అందించి రైతులను ఆదుకోవాలని అన్నారు. నియోజకవర్గంలో మిరప రైతులకు శీతల గిడ్డంగులను ఏర్పాటు చేసి కొను కేంద్రాల ద్వారా ప్రభుత్వమే మిరప పంటను కొనుగోలు చేయాలని కోరారు. ఉపాధి కూలీల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కూలీలకు అదనంగా 200 పని దినాలను పెంచి, రోజువారి వేతనం రూ 600 చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు. సంబంధిత వినతిపత్రాన్ని తహశీల్దార్ శ్రీధర్ మూర్తికి అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు వెంకటేశులు, నాగభూషణం రైతులు పాల్గొన్నారు.



## ఇళ్ల పట్టాల పేరుతో
# ప్రభుత్వ భూమిని అమ్మేశారు

మొదటి పేజీ తరువాయి

ఈ విషయాలలో సత్యసాయి జిల్లా కలెక్టర్ నిష్పక్షపాతంగా వ్యవహరిస్తున్నారని అందులో భాగంగా బత్తలపల్లి తాసిల్దార్, ఇద్దరు వీఆర్వోలు, ఒక వీఆర్ఏ ని కూడా సస్పెండ్ చేయడం జరిగింది అన్నారు.గతంలో ఇక్కడ రమాకాంత్ అనే డి.ఎస్.పి తో పాటు కరుణాకర్, చిన్న పెద్దయ్యల ద్వారా రైతులను బలవంతంగా ఎమ్మెల్యే ఇంటి వద్దకు తీసుకువచ్చి సబ్ రిజిస్టర్ ను అక్కడికే రమ్మని సంతకాలు చేయించుకున్నారన్నారు. కోటి రూపాయల విలువ గల భూమికి రెండు నుంచి మూడు లక్షలు ఇచ్చి దౌర్జన్యంగా భూములను లాక్కున్నారని, దాదాపు వేయి ఎకరాల భూమిని ఎమ్మెల్యే వెంకట్రాంరెడ్డి పేదల నుంచి లాక్కొని వాటిని ప్లాట్లుగా వేసి అమ్మకాలు చేస్తున్నారన్నారు. ముదిగుబ్బలో 122 ఎకరాలు, బత్తలపల్లి లో దాదాపు 92 ఎకరాలు, రేగాటిపల్లి, చిగిచెర్ల సొసైటీలకు చెందిన 400 ఎకరాల భూములను అనర్హులకు ఇచ్చి , ఎకరాకు పది నుంచి 15 లక్షలు వసూలు చేశారన్నారు. ఎమ్మెల్యే ధనాధహానికి నేడు అధికారులు బలవుతున్నారని, ఎమ్మెల్యే చెప్పిన వాటిని కళ్ళు మూసుకొని చేసిన అధికారులు నేడు శిక్షకు గురవుతున్నారన్నారు. గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో పోతుల నాగేపల్లి, కునుతూరు తదితర ప్రాంతాలలో 745 ఎకరాల భూమిని సేకరించామని, ఆనాడు రైతులకు ఎకరాకు ఆరు లక్ష రూపాయలు నగదు,ఐదు సెంట్ల స్థలం ఇస్తామని చెప్పడం జరిగిందని, నేడు ఆ భూములలో స్థలాలను ప్రెస్ క్లబ్ లో తమ నాయకులపై దాడి చేసిన వారికి, రౌడీలకు స్థలాలని ఇస్తూ వారిని పెంచి పోషిస్తున్నారు అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ రౌడీలను తరిమి భూములు ఇచ్చిన రైతులకు న్యాయం చేస్తామని సూర్యనారాయణ పేర్కొన్నారు. ఎమ్మెల్యే మాటలు విని పనిచేస్తే జైలుకు వెళ్లాల్సి వస్తుందని గత నాలుగు సంవత్సరాల నుంచి అధికారులను హెచ్చరిస్తున్నామని, ధర్మవరం చెరువు ఆక్రమణ పై ఎన్జీటీకి ఫిర్యాదు చేశామని, ఎమ్మెల్యే చేసిన అవినీతి అక్రమాలను బయటపెడతామని, దాదాపు మూడు నుంచి నాలుగు వేల కోట్ల వరకు సంపాదించుకొని ఎమ్మెల్యే అభివృద్ధి అయ్యాడన్నారు. ధర్మవరం నియోజవర్గంలో ఎవరు భూములు అమ్మాలన్న- కొనాలన్నా ఎకరాకు 10 లక్షలు కప్పం కట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ధర్మవరం నియోజకవర్గం లో పాలేగాళ్ళ రాజ్యం కంటే అధ్వానంగా పాలన నడుస్తోంది అన్నారు.

## తాగునీటి సమస్యను పరిష్కరించండి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** వేసవి రాకముందే జిల్లాలోని గ్రామాలు, దళితవాడలలో తాగునీటి సమస్య తీవ్రంగా మారిందని, సమస్యను పరిష్కరించాలని సోమవారం కలెక్టరేట్ లో జరిగిన స్పందనలో జిల్లా కలెక్టర్ కు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర రాయలసీమ జిల్లాల అధికార ప్రతినిధి అక్కులప్ప మాదిగ వినతి పత్రం అంద జేశారు. ఆయన మాట్లాడుతూ తాగునీరు అందక దళితవాడలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, డబ్బులు వెచ్చించి నీటిని కొనుగోలు చేస్తున్నారని కలెక్టర్కు వివరించారు. జిల్లాలోని ప్రతి గ్రామానికి, దళితవాడలోను సత్యసాయి పథకం కింద ప్రజలకు సురక్షిత తాగునీరు అందించాలని ఆయన కలెక్టర్ ను కోరారు.

## నూతన ఎస్సైను సన్మానించిన వైసిపి నాయకులు



**డి హీరేహాల్, మేజర్ న్యూస్ :** డి హిరేహాల్ మండలం నూతన సబ్ ఇన్స్పెక్టర్ గురు ప్రసాద్ రెడ్డి నియమితులైన శుభ సందర్భంగా వైసిపి నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువ, పూల మాలలు వేసి ఘనంగా సన్మానించారు. అదేవిధంగా హెచ్.సిద్దాపురం గ్రామము నందు 31-01-2024న జరిగే శ్రీ సుగ్గమ్మ అమ్మవారి ఊరు దేవర కార్యక్రమానికి మండల వైసిపి కన్వీనర్ ఎం. వన్నూరస్వామి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కల్యం సర్పంచ్ నాగరాజు, కల్యం ఎంపీటీసీ సభ్యులు కల్యం సురేష, మండల వైసిపి నాయకుడు గొల్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## గుంతకల్లు తహశీల్దారు రామును సత్కరించిన ఎస్సీ, బిసి ప్రజా సంఘాల నాయకులు



**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** జనవరి 26వ తేదీన గుంతకల్లు మండలం డిప్యూటీ తహశీల్దార్ బి రాముకు రిపబ్లిక్ డే రోజున కలెక్టర్ చేతుల మీద ఉత్తమ తహశీల్దార్ అవార్డు ఇచ్చిన సందర్భంగా ఎస్సీ, బీసీ ప్రజాసంఘాల తరపున సోమవారం గుంతకల్లు మండలంలో తహశీల్దార్ కార్యాలయం నందు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షుడు అయినా కసాపురం వెంకటేష్ మాదిగ పట్టణ అధ్యక్షుడు జామ జగ్గిల్లి తామస్ మాదిగ, మంగళ హక్కుల సంఘం నాయకులు లక్ష్మీనారాయణ, బ్రహ్మయ్య, వేణు తదితరులు పాల్గొని శాలువాతో సత్కరించి పూలదండ వేసి శుభాకాంక్షలు తెలుపడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వంలో భాగస్వాములైన ఎస్సీ, ఎస్టీ, బీసీ ఉద్యోగస్తులతో ప్రభుత్వాలు, నాయకులు పనులు చేయించుకోవాలని, ఎస్సీ ఎస్టీ బీసీ ఉద్యోగాల పట్ల ఏ రాజకీయ పార్టీ నాయకులైన అసభ్యంగా ప్రవర్తించిన, అగౌరపరిచిన ప్రజాసంఘాలు పూర్తిగా అండగా నిలబడతాయని తెలిపారు. ఎస్సీ ఎస్టీ బీసీ ఉద్యోగస్తుల హక్కుల కోసం అవసరమైతే ఉద్యమాలు కూడా చేసేందుకు వెనకాడేది లేదని, ఎస్సీ ఎస్టీ బీసీల జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు శాతం కూడా పెంచాలన్నారు. ప్రైవేట్ రంగంలో కూడా రిజర్వేషన్ అమలు చేయాలని మాదిగ దండోరా తరపున ఎమ్మార్పీఎస్ నాయకత్వం వెంకటేష్ తెలియజేస్తున్నామన్నారు.

## రాయదుర్గం రైతు రక్షణ వేదిక
# 'సాగు నీటి సాధనే ధ్యేయం'



**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** మండల పరిధిలో బొమ్మక్కపల్లి గ్రామం నందు న్యాయవాది మరియు సామాజిక కార్యకర్త అయిన గౌని ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగినా రైతు సమావేశంలో రైతుల సమస్యలపై స్థానిక రైతులతో చర్చించడం జరిగినది. రైతుల సమస్యల కోసం పోరాడటానికి మరియు సాగు నీటి సాధన కోసం రాయదుర్గం రైతు రక్షణ వేదిక అనే ఒక సంఘాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు గౌని ప్రతాప్ రెడ్డి ప్రకటించడం జరిగినది. అందుకు బొమ్మక్కపల్లి రైతులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. వారికి వారి వ్యవసాయంలో ఎదుర్కొంటున్న ఆటుపోట్ల గురించి ఆర్.బి.కే. ల నుంచి వారికి అందాల్సిన సహాయం కుడా అందడం లేదని రైతులు తెలియజేయడం జరిగినది. దీంతో పాటు ఐదు సంవత్సరాల కిందట చర్చకు వచ్చిన జీడిపల్లి రిజర్వాయర్ నుంచి నీరు తీసుకువచ్చి పైప్ లైన్ల ద్వారా బొమ్మక్కపల్లి చెరువును నీటితో నింపుతామని చెప్పి ఒక ప్రతిపాదన గతంలో వచ్చిందని రైతులు తెలిపారు. తక్షణమే సాగునీటి పారుదల శాఖకు ఈ విషయం పై మాట్లాడేందుకు గాని ప్రతాప్ రెడ్డి సంప్రదించగా అప్పటి అధికారులు ఎవరూ ప్రస్తుతం లేకపోవడంతో పాటు అందుకు సంబంధించిన సమాచారం కుడా లభించలేదు. సాగునీటి శాఖ కార్యలయంకు వెళ్లి అందుకు సంబంధిన సమాచారం సేకరిస్తామన్నారు. బొమ్మక్కపల్లి చెరువుకు నీరు వస్తే చుట్టుపక్కల వున్న కొన్ని వందల ఎకరాలకు సాగునీరు లభించడంతో పాటు చుట్టుపక్కల బోర్లు రీఛార్జి అయ్యే అవకాశం వుందని అందుకోసం కృషి చేయాలని రైతులంతా ఒక నిర్ణయం తీసుకోవడం జరిగినది. బొమ్మక్కపల్లి గ్రామంలో ప్రత్యేకంగా రాయదుర్గం రైతు రక్షణ వేదిక సభ్యులు అందరు కలిసి వారి పంచాయితీకి సంబంధించిన బి.ఎన్.హళ్లి, రాయంపల్లి గ్రామాలలో కూడా ఈ విషయాన్ని విస్తృతంగా ప్రచారం చేస్తామని, రైతులు అంతా ఒక్కటై హక్కులను సాధించు కుందామని ప్రతిజ్ఞ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో రైతులు అజయ్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, ఎర్రి స్వామి రెడ్డి, రామిరెడ్డి, గంగిరెడ్డి, అశోక్, జి ఎర్రిస్వామి, నల్లయ్య, శ్రీధర, ఎం రమేష్ రెడ్డి, ఏం సంజీవరెడ్డి పాల్గొన్నారు.

## 31న శ్రీ సుగ్గమ్మ అమ్మవారి ఊరు దేవర



**డి హిరేహాల్, మేజర్ న్యూస్ :** డి హిరేహాల్ మండల పరిధిలోని హెచ్ సిద్దాపురం గ్రామం నందు బుధవారం అనగా 31-01-2024న గ్రామ దేవత శ్రీ సుగ్గమ్మ అమ్మవారి ఊరు దేవర ఉంటుందని మండలం వైసీపీ కన్వీనర్ ఎం వన్నూరు స్వామి మరియు ఎంపీపీ పవిత్ర తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బుధవారం ఉదయం 10:00 గంటలకు పూజ కార్యక్రమానికి, మరియు విందు భోజనం మధ్యాహ్నం 12:30 గంటలకు జరుగునని, అదే విధంగా 31-01-2024 న రాత్రి గ్రామము నందు శశిరేఖ భరిణి బైలనాటక కార్యక్రమం కూడా జరుగునని, సమయ భావం తక్కువ ఉండడం వల్ల అందరి దగ్గరికి వచ్చి నేరుగా కలవలేక పోతున్నామని, ఇదే మా ఆహ్వానంగా భావించి వచ్చి అమ్మవారిని దర్శించుకొని మా ఆతిథ్యాన్ని స్వీకరించాలని ప్రతి ఒక్కరికి పేరు పేరునా విజ్ఞప్తి చేస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



## అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టులను
# తనిఖీ చేసిన అదనపు ఎస్పీ

**చెక్ పోస్ట్ల వద్ద పటిష్ట నిఘా...**

**క్షుణ్ణంగా వాహనాలు తనిఖీ చేయాలని ఆదేశాలు**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లా సరిహద్దుల్లో ఉన్న అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టులను జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు ఈరోజు అదనపు ఎస్పీ ఆర్ విజయభాస్కర్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. కుందిర్పి మండలం బెస్తరపల్లి, కంబదూరు అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టులను విజిట్ చేశారు. రానున్న ఎన్నికల దృష్ట్యా ఇప్పటి నుండే గట్టి నిఘా వేయాలని చెక్ పోస్టుల సిబ్బందికి సూచించారు. కర్నాటక నుండీ జిల్లాలోకి ప్రవేశించే ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. కర్నాటక లిక్కర్ జిల్లాలోకి ప్రవేశించరాదన్నారు. బంగారు, నగదు, అక్రమంగా తరలించకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అదనపు ఎస్పీతో పాటు కళ్యాణదుర్గం డీఎస్పీ బి.శ్రీనివాసులు, రూరల్ సి.ఐ నాగరాజు, తదితరులు వెళ్లారు.



## ట్యాబుల పంపిణీ కార్యక్రమం

**విద్య అభివృద్ధికి పెద్దపీట వేసిన సీఎం జగన్**

**వైకాపా రాష్ట్ర నాయకుడు హీరాపురం ఫయాజ్ భాష**

**తాడిపత్రి మేజర్ న్యూస్ :** విద్యార్థులకు ఉచితంగా ట్యాబ్ లు పంపిణీ చేసే కార్యక్రమం వైయ స్సార్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన విషయం విధితమే . తాడపత్రి పట్టణంలోని 11 వార్డ్ లో మున్సిపల్ ఉర్దూ అప్పర్ ప్రైమరీ స్కూల్ నందు ఆధునిక చదువుల కోసం వైఎస్సార్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ట్యాబులు పంపిణీ కార్యక్రమం సోమవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైయస్సార్సీపీ రాష్ట్ర నాయకులు, ఫయాజ్ భాషా ట్రస్ట్ చైర్మన్ హీరాపురం ఫయాజ్ భాష హాజరయ్యారు. ఇందులో భాగంగా ఆయన విద్యార్థులకు ట్యాబ్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాడు నేడు కార్యక్రమం తో విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని స్కూల్స్ అభివృద్ధికి పెద్దపీట వేశారన్నారు. ఇంగ్లీష్ మీడియం తో పిల్లలకు మంచి భవిష్యత్తు ఉండాలని రేపటి తరానికి ఆదర్శంగా నిలవాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్జిఎఫ్ రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు కదిరి క్రీడాకారిణులు

**కదిరి, మేజర్ న్యూస్ :**

గుంటూరు జిల్లా నరసరావుపేట లో ప్రారంభం అయిన అండర్ 17 రాష్ట్ర స్థాయి ఎస్ జి ఎఫ్ ( స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ) బాలికల క్రికెట్ పోటీలలో పాల్గొం టున్న ఉమ్మడి అనం తపురం జిల్లా జట్టుకు కదిరి బాలికలు వింధ్య, జాగృతి, తెజేశ్వని లు ఎంపిక అయినట్లు కోచ్ నజీర్ తెలిపారు. తేజేశ్వని సాధన పాఠ శాల జాగృతి నారా యణ పాఠశాల, వింధ్య భారతి, జడ్.పి.హెచ్.ఎస్ రెక్కమాను పాఠశాల విద్యార్థినిలు ఈ పోటీ లలో విశేషంగా రాణించి మరింత పై స్థాయి పోటీలకు ఎంపిక అవ్వాలని సీనియర్ క్రీడాకారులు, పాఠశాల యాజమా న్యం, పిఈటీ లు, కదిరి మండల క్రికెట్ సంఘం అధ్యక్షులు కందికుంట వెంకట ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ పవన్ కుమార్ రెడ్డి, సభ్యులు శుభాకాంక్షలు, ఆశీస్సులు అందచేశారు.



## నంది అవార్డు గ్రహీతలకు అభినందన



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : నగరంలోని కోర్ట్ రోడ్ లోని శ్రీ చైతన్య పాఠశాలలో ఏడవ తరగతి సి బ్యాచ్ విద్యార్థి ఏ ముని తన్విష్, తొమ్మిదో తరగతికి చెందిన ఏ మునిగ్రీష్మిత విద్యార్థులు నాటక రంగానికి సంబంధించిన బాధ్యత అనే నాటకంలో నటించినందుకు ఎఫ్డిటి చైర్మన్ శ్రీ పోసాని మురళీకృష్ణ చేతుల మీదుగా నంది అవార్డును గుంటూరులోనే శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో అందుకున్నారు. ఈ అవార్డును గెలిచిన ఈ ఇద్దరి విజేతలను పుష్పగుచ్ఛంతో ఏజీఎం సుబ్బారెడ్డి సోమవారం అభినందించారు. ఇలాంటి విద్యార్థులకు ఉపాధ్యాయులు కూడా మంచి సహకారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ తబసుం, డీన్లు అప్పలనాయుడు, సిరాజుద్దీన్ మహేష్ ,కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, ఏవో గోపాల్ పాల్గొన్నారు.

# చంద్రన్న బీమాతో నాడు ధీమా



### నేటి వైఎస్సార్ భీమా ఒట్టిడొల్ల

**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** నిరుపేద కుటుంబాల్లో ఆకస్మిక మరణాలు సంభవించినప్పుడు ఆపద్బాంధవి లాగా చంద్రన్న బీమా ఆర్థిక భరోసా కల్పించిందని మాజీ మంత్రి, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. తన 50 వారాల సెల్ఫీ చాలెంజిలో భాగంగా గుమ్మఘట్ట మండలం, కలుగోడు గ్రామంలో చంద్రన్న బీమా లబ్ధిదారులతో 42వ సెల్ఫీ వీడియోను ఆయన సోమవారం విడుదల చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం 2014-19 మధ్యకాలంలో అనంతపురం జిల్లాలో ప్రమాదంలో, సహజంగా మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.242.50 కోట్ల ఆర్థిక సహాయం అందించిందన్నారు. సహజ మరణాలకు రూ.2లక్షలు, ప్రమాదంలో మృతి చెందితే సదరు కుటుంబాలకు రూ.5లక్షలు అందించి నిరుపేదలను తెలుగుదేశం ప్రభుత్వం ఆదుకొనిందన్నారు. తప్పుడు హామీలు, అపద్దపు వాగ్దానాలతో గెలిచిన జగన్మోహన్ రెడ్డి చంద్రన్న బీమాను, వైస్సార్ బీమాగా మార్చాడని ఆరోపించారు. చంద్రన్న బీమా ప్రీమియం కింద వైసీపీ ప్రభుత్వ తొలి ఏడాదిలో ఎక్కువ మందికి ఆర్థిక సహాయం అందిందన్నారు. నాలుగున్నరేళ్ల వైసీపీ హయాంలో జిల్లాకు వైస్సార్ బీమాకు కింద కేవలం రూ.58కోట్లు మాత్రమే ఇచ్చారన్నారు. వైస్సార్ బీమా తుతూ మంత్రంగా అమలవుతోందన్నారు. కేవలం కుటుంబ పెద్ద మరణిస్తే మాత్రమే బీమా వర్తిస్తుందని వైసీపీ చెబుతోందన్నారు. తాను ఇటీవల డీ. హిరెహల్ మండలం, సోమలాపురం గ్రామంలో క్షేత్ర స్థాయిలో పర్యటించినప్పుడు ఒక కుటుంబం తమకు భీమా అందలేదని చెప్పిందన్నారు. ఆ గ్రామంలో కురుబ లేపాక్షి అనే పాతికేళ్ల యువకుడు విద్యుత్ షాక్ తో మరణిస్తే ఇంతవరకు వైస్సార్ బీమా కింద ఆర్థిక సహాయం అందలేదన్నారు. అతని తండ్రికి కంటిచూపు లేదన్నారు. ఆ కుటుంబంలో సంపాదించే వ్యక్తి చనిపోయినా వైఎస్సార్ బీమా వర్తించలేదన్నారు. వైసీపీ పాలనలో అర్హులకు సైతం వైస్సార్ బీమా రాక పోవడంతో అనేక కుటుంబాలు ఆర్థిక సహాయం అందక ఇబ్బంది పడుతున్నాయన్నారు. టిడిపి హయాంలో రాయదుర్గం నియోజకవర్గంలో చంద్రన్న బీమా ద్వారా రూ.12.60 కోట్లు ఆర్థిక సహాయం అందించామన్నారు. గుమ్మఘట్ట మండలం, కలుగోడు గ్రామంలో పిడుగు పడి అయిదుగురు మరణిస్తే ఒక్కో కుటుంబానికి రూ.5లక్షల ఆర్థిక సహాయం ఇచ్చి తెలుగుదేశం ప్రభుత్వం ఆదుకొనిందని ఆయన గుర్తు చేశారు. ఇలాంటి పథకాలు కొనసాగాలంటే ఈ రాష్ట్రానికి టిడిపి - జనసేనా కూటమి చాలా అవసరమని, అందరూ సైకిల్ గుర్తుపై ఓటువేసి టిడిపిని గెలిపించాలని కాలవ శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు.



## వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపడానికి ప్రజలు సిద్ధం

### జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో-ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో అన్ని రంగాలను, వ్యవస్థలను సర్వనాశనం చేసిన సీఎం జగన్ రెడ్డిని, వైసీపీ ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో ఇంటికి సాగనంపేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కోఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత హెచ్చరించారు. మహిళలతో మాటమంతి కార్యక్రమంలో భాగంగా ఆమె సోమవారం 16వ రోజు అనంతపురం అర్బన్ నియోజకవర్గంలోని స్థానిక 22వ డివిజన్ బుడ్డప్ప నగర్ లో పర్యటించి ప్రజల నుంచి పలు సమస్యలు తెలుసుకుని ఈ విధంగా మాట్లాడారు సీఎం జగన్ రాష్ట్ర స్తుల ఆదాయాన్ని క్షీణింప చేసి ఇప్పుడు సిద్ధం అంటూ ప్రజలముందుకు వస్తు ప్రజలను మబ్యపెట్టాలని చూస్తున్నాడని అయినప్పటికీ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. కచ్చితంగా రాబోయేది జనసేన టీడీపీ ప్రభుత్వమే అని అన్నారు.ఈ కార్యక్రమంలో వీర మహిళలు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నాయకులు బ్రిడ్జ్ అనుమతులు మావల్లే వచ్చాయంటూ ప్రచారం చేసుకోవడం తగదు

### - గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు ఆర్. జితేంద్ర గౌడ్ గారు మరియు మున్సిపాల్ మాజీ వైస్ చైర్మన్ శ్రీనాథ్ గౌడ్, టిడిపి కౌన్సిలర్లు మరియు మిత్రపక్షం సిపిఐ నాయకులతో కలిసి పట్టణం లోని ధర్మవరం రైల్వే గేట్ ను అక్కడ నివాసం ఉన్న దుకాణాలను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా జితేంద్ర గౌడ్ మాట్లాడుతు గత టిడిపి హయాంలో ప్రజల ప్రయాణం ఇబ్బందికరంగా రద్దీగా ఉండే ధర్మవరం రైల్వే గేట్ ను డిఆర్ఎం అనుమతితో వెడల్పు చేయించడం జరిగింది. ఎన్నో సార్లు ప్రజలకు ఇబ్బందికరంగా ఉన్న ధర్మవరం గేట్ లెవెల్ క్రాసింగ్ అండర్ బ్రిడ్జిని నిర్మించాలని రైల్వే శాఖకు వినతి పత్రాలు అందించడం జరిగింది. అంతకుముందే వచ్చిన లెవెల్ క్రాసింగ్ రైల్వే పాలసీ రైల్వే సిబ్బంది పరిశీలించి టెండర్లు పిలిచి నిధులు కేటాయించిందని, బ్రిడ్జి నిర్మాణంలో భాగంగా రైల్వే స్థలంలో ఉన్న షాపులు మాత్రమే తొలగిస్తామని చెప్పారని ఇప్పుడు పరిధిలో లేని ఇతర షాపులకు మార్కింగ్ ఇవ్వడం, కౌన్సిల్ లో చెప్పడం వారికి తగిన నష్టపరిహారం ఇవ్వకుండా మున్సిపాలిటీ తీసుకురావడం నీచమాలిన చర్యను మండిపడ్డారు,ఈ వైసీపీ నాయకులు మా వల్లే బ్రిడ్జ్ అనుమతులు వచ్చాయంటూ ప్రచారం చేసుకోవడం తగదని ఇది సిగ్గుమాలిన చర్య అని, మంచి పని చేస్తే అభినందిస్తామన్నారు. ఈ విషయం పై బుధవారం రోజు మిత్రపక్షాలతో కలిసి డిఆర్ఎం ను కలుస్తామని తెలియజేశారు. శ్రీనాథ్ గౌడ్ మాట్లాడుతూ గత టీడీపీ హయాంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఎమ్మెల్యే, కౌన్సిలర్లు డిఆర్ఎం కలిసి అందజేసిన వినతిపత్రాలను పరిశీలించాలని, అసత్య ప్రచారాలు చేసుకుంటూ అనుమతుల తమ ఖాతాలో వేసుకోవడం తగుదని మంచి చేస్తుంటే మిమ్మల్ని అభినందిస్తామని పేర్కొన్నారు. షాప్స్ యాజమాన్యనికి న్యాయబద్ధంగా నష్ట పరిహారం అందించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు పవన్ గౌడ్, అనిల్ గౌడ్, కురువ శివన్న, రంజాన్, వాల్మీకి రాము, కేసీ రామాంజనేయులు, అతిక్, సురేష్ కురుబ, పల్లె శ్రీనివాసులు, ఆనంద్ బాబు, రాజేష్ నాయక్, సుదర్శన్ బాబు, బొట్టు కుళ్లాయప్ప, రామాంజినేయులు, వీరు, సిపిఐ నాయకులు గోవిందు, వీరభద్ర స్వామి, గౌస్, రాము మరియు గుంతకల్లు పట్టణం, మండలం టీడీపీ, సిపిఐ నాయకులు, కౌన్సిలర్లు మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



## పెనుకొండ తెదేపా బరిలో త్రిముఖ పోటీ?





మొదటి పేజీ తరువాయి

1983 తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి ఇప్పటివరకు దాదాపుగా తెలుగుదేశం పార్టీ ఇదే పెనుకొండలో పై చేయిగా నిలిచింది. ఎస్ రామచంద్రారెడ్డి నుండి పరిటాల రవి, పరిటాల సునీత, బి.కె పార్థసారథి ఎమ్మెల్యేలుగా పని చేశారు. అయితే 2019 ఎన్నికల్లో జగన్ హవాతో అనూహ్యంగా వైసిపి ఎమ్మెల్యే శంకర్ నారాయణ గెలుపొందారు. 2024 ఎన్నికల్లో వైసిపికి దీటుగా టిడిపి కూడా హెూరాహెూరీగా తల పడనుండడంతో పెనుకొండలో ముగ్గురు టికెట్ ఆశిస్తున్నారు. వీరిలో బికే పార్థసారథి ఈసారి ఎమ్మెల్యేగా పోటీ చేయడం చివరిసారి అని తదనంతరం పార్టీ ఏమి ఆదేశించిన శిరసా వహిస్తానంటూ అధినేత ముందు వెల్లడించినట్టు తెలుస్తోంది. సవితమ్మ కూడా టికెట్ ఆశిస్తూ వైసీపీ తరఫున ఉష్రశ్రీ చరణ్ బరిలో ఉంది. కావున మహిళగా తనకే అవకాశం ఇవ్వాలంటూ అధినేత ముందు అభ్యర్థిస్తోంది. ఇక మూడో వ్యక్తిగా పెనుకొండ పెనుగొండ నియోజకవర్గానికి చెందిన సీనియర్ నాయకులు కురుబ కృష్ణమూర్తి కూడా టికెట్ ఆశిస్తున్నారు. కురుబా కృష్ణమూర్తి 1983లో ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ ప్రారంభించినప్పటి నుంచి తెదేపాలోనే కొనసాగుతూ అనేక పదవులు అనుభవించారు.

1983లో తెలుగు విద్యార్థి ప్రెసిడెంట్‌గా ఎస్కే యూనివర్సిటీలో అనేక పోరాటాలలో పాల్గొన్నారు.

మరియు తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులుగా, జిల్లా సెక్రెటరీగా, తెలుగుదేశం పార్టీ మదనపల్లి పీలేరు వాయల్పాడు నియోజకవర్గాల పరిశీలకులుగా ఎస్ రామచంద్ర రెడ్డి, పరిటాల రవి, పరిటాల సునీత, బి.కె పార్థసారథి ఎమ్మెల్యేలుగా గెలవడానికి తన వంతు



కృషి చేశారు. కురువ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, ప్రస్తుతం అసోసియేట్ అధ్యక్షులుగా పనిచేస్తున్నారు. కురుమ కృష్ణమూర్తి 1994లో సీడ్ స్వచ్ఛంద సంస్థను ప్రారంభించారు. సంస్థ తరఫున అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారు. అపార్ట్ వారి సౌజన్యంతో పేదలకు ఇల్లు, మరుగుదొడ్లు కట్టించారు.

అలాగే స్వచ్ఛంద సంస్థ తరఫున అనేక రాక్ ఫీల్ డ్యాములు చెక్ డ్యాములు నిర్మించారు. విద్యాపరంగా కూడా సంస్థ తరఫున కృషి చేశారు. నాన్ ఫార్మల్ ఎడ్యుకేషన్కు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారు. కురువ కులస్తుడైన కృష్ణమూర్తి అనేక కనకదాసు విగ్రహాలకు విరాళాలు ఇచ్చి ప్రోత్సహించాడు.

తెలుగుదేశం పార్టీ తరఫున టికెట్ ఆశిస్తున్న వారిలో కృప కృష్ణమూర్తి కూడా ఉన్నారు. మరి పెనుకొండ కోటలో టిడిపి జెండా ఎగరవేయడానికి చంద్రబాబు ఎవరికి టికెట్ ఇస్తారో వేచి చూడాలి.

## పోలీస్ ఫైరింగ్ రేంజ్ పనులు పరిశీలించిన ఏఆర్ ఏఎస్పి



బుక్కపట్నం మేజర్ న్యూస్ : పుట్టపర్తి కేంద్రంగా శ్రీ సత్య సాయి జిల్లా ఏర్పడడంతో జిల్లా కేంద్రంలో పోలీస్ శాఖకు సంబంధించి ఫైరింగ్ రేంజ్ ఏర్పాటుకు సంబంధించిన స్థల పరిశీలన పనులను ఏ ఆర్ ఏ ఎస్పీ విజయ్ కుమార్ సోమవారం పరిశీలించారు. సందర్భంగా జిల్లా పోలీసు అధికారులతో కలిసి జెసిబి తో చదువు చేస్తున్న స్థలాన్ని పరిశీలించి, ఫైరింగ్ ఏర్పాటు చేయడం స్థానిక పోలీసులను సహాయంతో ఫైరింగ్ రేంజ్ కు సంబంధించి పనులు పూర్తి కావడంతో త్వరలో ఫైరింగ్ రేంజ్ ను ప్రారంభిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ సీఐ టైసన్ బుక్కపట్నం ఏఎస్ఐ రమణ, ఏఆర్ కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు.

## అటల్ టింకరింగ్ ల్యాబ్స్‌ను విద్యార్థులు పూర్తిగా వినియోగించుకోవాలి : డిఈఓ



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అటల్ టింకరింగ్ ల్యాబ్స్ ను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని సమస్యల పరిష్కారానికి శాస్త్రీయ పరిష్కారాలని కనుగొనాలని డీఈవో వి నాగరాజు సూచించారు. అటల్ టింకరింగ్ ల్యాబ్ మూడురోజుల వర్క్ షాప్ ను డీఈఓ నాగరాజు సోమవారం నగరంలోని నెంబర్ 2 పాఠశాలలో ప్రారంభించారు. ఈ వర్క్ షాప్ ఐదు పాఠశాలలకు విజ్ఞాన ఆశ్రం , యునిసెఫ్ వారి సౌజన్యంతో గార్లదిన్నే, పామిడి, రాప్తాడు మోడల్ పాఠశాలలకు చెందిన 25 మంది విద్యార్థులు, కురుగుంట అంబేద్కర్ గురుకుల పాఠశాలలకు చెందిన పది మంది విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు విజ్ఞాన్ ఆశ్రమం కు చెందిన మనోజ్, కృష్ణ సైన్స్ కు చెందిన ప్రాజెక్టులు అటల్ టింకరింగ్ ల్యాబ్స్ లో ఎలా చేయాలో వివరించారు. డీఈవో మాట్లాడుతూ.. ఈ ల్యాబ్ ల ద్వారా విద్యార్థులు శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించుకొని నూతన ఆవిష్కరణలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమములో రాష్ట్ర యునిసెఫ్ కో ఆర్డినేటర్ సుదర్శన, సైన్స్ అధికారి శ బాల మురళీ కృష్ణ, ప్రధానోపాధ్యాయులు నవీదా, ఆయా పాఠశాలల నోడల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చెరువుకట్ట రహదారిపై రక్షణ కంచె ఏర్పాటు చేయాలి..

ముదిగుబ్బ, మేజర్ న్యూస్: ముదిగుబ్బ చెరువు కట్టపై గల రహదారి మీదుగా నిత్యం వంద లాదిమంది వాహన దారులు రాకపోకలు సాగిస్తుంటారని, చెరువు కట్ట ఇరువైపులా ఎటువంటి రక్షణా కంచే లేకపోవడంతో ప్రమాదాల జరిగే అవకాశం ఉన్నందున చెరువు కట్టపై రక్షణ కంచ ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరారు. ముదిగుబ్బ నుండి గుడ్డంపల్లి తాండా, గుడ్డంపల్లి రిజర్వాయర్ నిర్మాణ పను లకు వెళ్లే కూలీలు, బుక్కపట్నం మండలం పరిధిలోని రామ సాగరం, కృష్ణాపురం తదితర గ్రామాలకు వెళ్లే ప్రజలు చుట్టుపక్క ప్రాంతాలలో గల పొలా లకు వెళ్లే రైతులు ఈ చెరువు కట్టపై గల రహదారి మీదుగా నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. గతం లో చెరువుగట్టు ఇరువై పులా పెద్ద పెద్ద మాను లు హద్దులుగా రక్షణ కల్పించేవని, రహదారి నిర్మాణం కారణంగా వాటిని తొలగించడం జరిగిందన్నారు. ఈ రహదారి కొద్దిగా ఒంపులు ఉండడం వలన ఎదురుగా వచ్చే వాహనాలను గుర్తించ డం కష్టంగా మారిం దన్నారు. వాహనాలు వచ్చే సమయంలో పశువులు, రైతులు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారు. చీకటి పడిన ప్రమాదకరంగా ప్రయా ణించాల్సి వస్తోందని, ద్విచక్ర వాహనాలు ఆటోలు, ఎద్దుల బం డ్లు, సంచరించే చెరువు కట్టపై ఇరువైపులా రక్షణ కంచె ఏర్పాటు చేయాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.



## రాష్ట్రీయ బాల పురస్కార అవార్డు అందుకున్న బాలునికి సన్మానం



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అతి చిన్న వయసులో అత్యంత ఎత్తైన శిఖరం పైకి ఎక్కి జీవన పథకాన్ని ఎగరవేసిన నగరంలోనిఅశోక్ నగర్ కు చెందిన బాలుడు రాగి సూర్యప్రసాద్ భారత ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డును ఈనెల 22వ తేదీ ఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపది ముర్మ చేతుల మీద పురస్కారం అందుకుని అనంతపురం జిల్లా కి గొప్ప పేరు తెచ్చారని బిజెపి నాయకులు కొనియాడారు. సోమవారం నగరంలోని బాలుడు రాగే సూర్యప్రసాద్ ఇంటికి బిజెపి జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు, నగర నాయకులు వెళ్లి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి, అనంతపురం అసెంబ్లీ కన్వీనర్ గొంది అశోక్, ఉరవకొండ అసెంబ్లీ కన్వీనర్ కొనకొండ్ల రాజేష్, కో కన్వీనర్ అంజిబాబు, మండల అధ్యక్షులు లక్ష్మణ్, ఓబిరెడ్డి,ఆశావాది రవికుమార్, గౌతమ్, వివేక్, రమేగౌడా తదితరుల పాల్గొన్నారు.

# మారుమూల గ్రామాలకు సైతం రోడ్లు వేశాం..

### సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే...



తలుపుల, మేజర్ న్యూస్: మండలంలో రహదా రులు లేని మారు మూల గ్రామాలకు సైతం తారురోడ్లు, సిమెంట్ రోడ్లు వేసి ఆ గ్రామాల ప్రజలను వెలుగులోకి తీసు కొచ్చిన ఘనత వైసీపీ ప్రభుత్వానికి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి పేర్కొన్నారు. సోమ వారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు నిర్వహించిన మండల స్థాయి సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో గడిచిన నాలుగు న్నార సంవత్సరాల కాలంలో ప్రజాప్రతి నిధుల సహకారంతో అధికారులు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమా లను అమలు పరచుకోవడం జరిగిందన్నారు. సహకరించిన ప్రజాప్రతినిధులకు, అధికారులకు ధన్యవా దాలు తెలియజేశారు. ప్రత్యేకించి తలుపుల మండలానికి సంబం ధించి దాదాపు 30 నుండి 35 గ్రామాలకు అప్రోచ్ రోడ్లను నిర్మిం చామన్నారు. 13 సచి వాలయాల పరిధిలో గల సచివాలయ భవ నాలు, రైతు భరోసా కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాలు నిర్మించుకు న్నామన్నారు. నాడు నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ వైద్య శాలలు, ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ స్థాయి సదుపాయాలతో సౌకర్యాలు కల్పించామన్నారు. తలుపుల, నంబుల పూలకుంట మండ లాలకు సంబంధించి హంద్రీనీవా పెండింగ్ పనులను పూర్తిచేసి ఇప్పటికే వెలిగిల్లు ప్రాజెక్ట్ వరకు ట్రైల్ గా నీటిని విడుదల చేయడం జరిగిందన్నా రు. శ్రీశైలంలో నీటి నిలువలు తగ్గిపోవడం వల్ల ఈ ఏడాది నీటిని పంపిణీ చేయలేకపో యామన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా ప్రతి సచివాల యం పరిధిలో రూ. 20 లక్షల రూపాయలతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామ న్నారు. ప్రభుత్వం చేపట్టిన ప్రతి కార్యక్ర మం కూడా ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సహకరించిన అధికారులకు, ప్రజాప్రతిని ధులకు పేరు పేరున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర సీఈసీ సభ్యులు పూల శ్రీనివాసరెడ్డి, తహసిల్దార్ శ్రీధర్, మండలం లోని ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే తిప్పేస్వామి వైసీపీ నాయకులపై బురదచల్లడం మానుకోవాలి

### - మాజీ మంత్రి నర్సేగౌడు, మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి



**మడకశిర మేజర్ న్యూస్ :** బాధ్యతాయుతమైన ఎమ్మెల్యే పదవిలో వుంటూ పాలక పార్టీ నాయకుల పైనే అసత్య ఆరోపణలు, బురదజల్లే యత్నాలకు పాల్పడడం మంచి పద్ధతి కాదని మాజీ మంత్రి నర్సేగౌడు, మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డిలు శాసన సభ్యులు తిప్పేస్వామిని పత్రికా ముఖంగా హితవు కోరారు. సోమవారం పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే వైటి ప్రభాకర్ రెడ్డి గృహంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఎమ్మెల్యేపై ప్రశ్నలు సంధించారు. గడిచిన రెండు రోజుల క్రితం ఆర్ అండ్‌బి గృహ ఆవరణంలో నియోజక వర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప ఆధ్వర్యంలో వైసిపి పార్టీ శ్రేణులతో ఆత్మీయ సభను నిర్వహించిన తరుణంలో జయప్రదం కావడంతో ఆ సభకు వచ్చినటువంటి అశేష పార్టీ జనవాహిని సమాచారం తన అనుయుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే తిప్పేస్వామి ఓర్వలేక నియోజకవర్గ వైసిపి పార్టీ పరిశీలకులు పోకల అశోక్ కుమార్ పై ప్రెస్ నోట్ విడుదల చేసి సోషల్ మీడియా లో తన అనుచరులతో గ్రూపులలో పెట్టించిన తీరును పార్టీ శ్రేణులు ను తప్పు పట్టుతున్నారన్నారు. ఆత్మీయ సభ ఏర్పాటు విషయం పత్రిక ముఖంగా తెలియజేస్తూ, చారవాణి ద్వారా స్వయంగా పరిశీలకుడు పోకుల అశోక్ కుమార్ సభకు తప్పక రావాలని పిలిచిన నేను విజయవాడలో ఉన్నాను నేను రాలేనని ఎమ్మెల్యే తిప్పేస్వామి పేర్కొన్న చరవాణిలో సంభాషణలు తమవద్ద ఆధారాలు ఉన్నాయ న్నారు. అయితే సభ విజయవంతం కావడా న్ని జీర్ణించుకోలేక ఎందుకు అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆయన పై మండిపడ్డారు. అధిష్టానానికి మేము ఒక్కటే విజ్ఞప్తి చేస్తున్నాం ఎమ్మెల్యే తిప్పేస్వామి, వైసిపి పార్టీకి క్రమశిక్షణా రాహిత్యంకు పాల్పడుతున్నారని, ఈయన అధనంగా కల్పించిన టీటీడీ బోర్డు మెంబరు పదవిని కూడా తొలగించాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత సమన్వయకర్త ఈరలక్కప్ప ఒక పెద కుటుంబానికి చెందిన, నిజాయినికి, నిబద్ధతకు నిలువుటద్దం లాంటి వాడని, అందులో ను దళిత బిడ్డనే నన్నారు. ఇతని గతాన్ని గుర్తించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మడకశిర నియోజకవ ర్గానికి సమన్వయకర్తగా పంపించారని చెప్పారు. 2024లో జరిగే ఎన్నికలలో సమన్వయకర్త ఈరలక్కప్పను అధిక మెజార్టీతో గెలిపించి ముఖ్యమంత్రి సీఎం జగన్మోహన్ రెడ్డికి మొ దటి బహుమతి గా ఇస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శిలు రవిశేఖర్ రెడ్డి, జిబి శివకుమార్, సీనియర్ నాయకులు, న్యాయ వాది గోవర్ధన్ రెడ్డి, గుడిబండ జడ్పిటిసి భూతరాజు, రొల్ల ఎంపీపీ విజయ రంగే గౌడ్,పట్టణ అధ్యక్షుడు పుట్ట కామప్ప, అగలి మండల కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్, కౌన్సిలరు లక్ష్మయ్య, రాష్ట్ర ఒక్కలిగ కార్పొ రేషన్ డైరెక్టర్ నాగరాజు గౌడ్, బీసీ నాయకుడు సత్యనారాయణ, బెకరి నాగరా జు, రమేష్, ఫణి యాదవ్, రఘునందన్ తదితరులు పాల్గొన్నారు .

# కదిరి ఆర్టీసీ డిపో ఉద్యోగుల పాత్ర అభినందనీయం

### - కదిరి మోటారు తనిఖీ అధికారి వరప్రసాద్



**కదిరి, మేజర్ న్యూస్ :** రోడ్డు ప్రమాదాల నివా రణలో ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు,మెకానికల్ సిబ్బంది పాత్ర ముఖ్యమైనదని, కదిరి డిపో ఉద్యోగులు అప్రమత్తతతో విధులను నిర్వర్తించి, ప్రమాద రహిత డిపో గా నిలపెట్టారని కదిరి మోటారు తనిఖి అధికారి వరప్రసాద్ తెలిపారు. డ్రైవర్ల అప్రమత్తంగా విధులను నిర్వర్తిస్తే.. ప్రమాదములను నివారించవచ్చని తెలిపారు. 45వ రోడ్డు భద్రత మాసోత్సవములు సందర్భముగా సోమవారం కదిరి డిపో గ్యారేజి నందు సమా వేశం నిర్వహించారు. సభకు ముఖ్య అతిథులుగా కదిరి ప్రాంతీ య వైద్యశాల మెడికల్ ఆఫీసర్ హుస్సేన్, మోటారు తనిఖి అధికారి వరప్రసాద్ లు హాజరయ్యారు. ఎం.వి.ఐ వరప్రసాద్ మాట్లాడుతూ కదిరి పట్టణములో డ్రైవర్ల నిర్దేశించిన పాయిం ట్లలో బస్సులు ఆపాలని, పోలీసు వారికి సహకరించాలని కోరారు. మెడికల్ ఆఫీ సర్ హుస్సేన్ మాట్లాడుతూ డ్రైవర్లు ఆరోగ్యపరముగా తీసుకోవలసిన జాగ్ర త్తలను సూచించారు. సభకు అధ్యక్షత వహిం చినడిపో మేనేజరు బి.మైనోద్దీన్ మాట్లాడుతూ..డ్రైవర్లకు ప్రతి విషయములోను శిక్షణ ఇస్తున్నామని, మద్యం తాగి, సెల్ ఫోన్ మాట్లా డుతూ బస్సులు నడ ప వద్దని డ్రైవర్లను కోరారు. ఉత్తమ సేవలందించి 32 సంవత్సరాల పాటు ఎలాంటి ప్రమాదములు చేయని రామచంద్ర, కుటాగుల్ల రామ చంద్రను శాలువలు, పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమములో అసిస్టెంట్ మేనేజర్లు హరిమోహన్, హరిత, రామక్రిష్ణ, అసోషి యేషన్ నాయకులు నబిరసూల్, యాకూబ్ ఖాన్, గంగాద్రి, గోపాల్ నాయక్, మల్లికార్జున, తదితరులు పాల్గోన్నారు.

# పట్టణ సమస్యలపై అధికారులు చర్యలు చేపట్టాలి

**- మున్సిపల్ చైర్మన్ కాచర్ల లక్ష్మి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణ సమస్యలపై అధికారులు త్వరతగతిన చర్యలు చేపట్టాలని మున్సిపల్ చైర్మన్ కాచర్ల లక్ష్మీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ అధ్యక్షతన సోమవారం కౌన్సిల్ సమావేశమును మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న ఆధ్వర్యంలో వారు నిర్వహించారు. తొలుత పలువురు వార్డు కౌన్సిలర్లు పట్టణంలోని పలు సమస్యలను విన్నవించారు. ప్రతి కౌన్సిల్ సమావేశానికి మా సమస్యలు తెలిపిన కూడా పరిష్కరించలేకపోవడం చాలా బాధాకరమని వారు తెలిపారు. తదుపరి అజెండాలోని 25 అంశాలను కౌన్సిలర్లు ఆమోదించి తీర్మానం ప్రకటించారు. మున్సిపల్ కార్యాలయంలో అవినీతి కార్యక్రమాలకు పాల్పడుతున్న అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కమిషనర్ దృష్టికి తీసుకొని రాగా, ప్రస్తుతం విచారణ కొనసాగుతోందని చట్టపరంగా చర్యలు తీసుకుంటామని వారు హామీ ఇచ్చారు. కౌన్సిలర్లు అలా వచ్చి సంతకాలు చేసి వెళ్లిపోవడం కౌన్సిల్ సమావేశానికి సరైన పద్ధతి కాదని కౌన్సిలర్లు తెలిపారు. కమిషనర్ మాట్లాడుతూ కౌన్సిల్ సమావేశానికి మూడుసార్లు గైర్హాజరైతే సస్పెండ్ చేసే అధికారం ఉందని తెలుపుతూ, సమావేశం అయ్యేంతవరకు కౌన్సిల్ హాల్‌లో ఉండాలని కమిషనర్ తెలిపారు. సి .నారాయణరెడ్డి, మేడాపురం వెంకటేష్, జెసిబి రమణ, అంజి, మాసపల్లి సాయికుమార్, నారాయణరెడ్డి, తదితర కౌన్సిలర్లు మాట్లాడుతూ కాలువలపై స్లాబును వెంటనే ఏర్పాటు చేయాలని, అదేవిధంగా షెల్టర్ హోమ్ పై కమిటీని ఇంతవరకు ఏర్పాటు చేయలేకపోవడం సరైన పద్ధతి కాదని తెలిపారు. పట్టణములో తిరుగు చెత్త బండి రిపేర్లకు ఎప్పటికప్పుడు నిధులను కేటాయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్లు వేముల జయరాంరెడ్డి శంషాద్ బేగం, మాజీ వైస్ చైర్మన్ లు, కౌన్సిలర్లు, మేనేజర్ ఆనంద్ కుమార్, ఇంజనీరింగ్ ఈ ఈ సత్యనారాయణ, శాంట్రి ఇన్స్పెక్టర్లు మహబూబ్ బాషా, శామ్సంన్, పురపాలక అధికారులు పాల్గొన్నారు.

# 'బాలల కోసం రాజ్యాంగం' పుస్తకావిష్కరణ



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** విధి నిర్వహణలో కర్తవ్యమే దైవంగా భావించి ప్రజా సమస్యల పట్ల స్పందించి, మంచి సేవలు అందిస్తూ ప్రభుత్వ పథకాలను అట్టడుగు వర్గాలకు అందించే విషయంలో నిష్పక్షపాతంగా, నిక్కచితంగా సేవలందిస్తూ వారి అర్జీలను త్వరగా పరిష్కరించినందుకు 75వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా పెనుకొండ సబ్ కలెక్టర్ అపూర్వ భరత్ ఐఏయస్ శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ నుండి ప్రశంసా పత్రాన్ని అందుకున్నందుకు, పెనుకొండ పట్టణం దళిత సంఘ నాయకులు, సత్య సాయి జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు అభినందనలు తెలిపి, గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని 'బాలల కోసం రాజ్యాంగం' అను పుస్తకాన్ని సబ్ కలెక్టర్ అపూర్వ భరత్ చేతుల మీదుగా ఆవిష్కరించబడినది. ఈ కార్యక్రమంలో శ్రీ సత్య సాయి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు ఎం, ఎన్,మూర్తి, దళిత సంఘ నాయకులు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి టి రామాంజనేయులు, కోనాపురం పెద్దన్న, పెనుకొండ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# వినాశనంతో మొదలైన జగన్ పాలన

**-నీ జగనాసుర హస్తాన్ని నెత్తిన పెట్టడానికి నువ్వు సిద్ధం అవ్వచ్చు**
**కానీ ప్రజలు సిద్ధంగా లేరు జగన్మోహన్ రెడ్డి**
**-తెదేపా రాష్ట్రకార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** సత్యసాయి జిల్లా పెనుకొండ పట్టణములో కార్యాలయం నందు సోమవారం తెదేపా రాష్ట్రకార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు జగన్ ఇచ్చిన హామీలు నెమరువేసుకోవాలని వైసీపీ వాళ్లను ప్రజలు కౌరవులుగా చూస్తున్నారు. వైసీపీ పాలనలో ప్రజల జీవితాల్లో మార్పు రాలేదు .వైసీపీ పాలనలో రాష్ట్ర ప్రజలందరూ బాధితులే అబద్ధాలతో మళ్లీ అధికారంలోకి రావాలని చూస్తున్నారు, 5 ఏళ్ల పాలన లో ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు జగన్మోహన్ రెడ్డి ఏం చేశారని ఆదరించాలి, ఎస్సీ, బీసీ, మైనారిటీ కార్పొరేషన్లను జగన్మోహన్ రెడ్డి నిర్వీర్యం చేశారు. క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ ను రద్దు చేశారు. ఏటా డీఎస్సీ ఇస్తానన్న జగన్మోహన్ రెడ్డి హామీ ఏమైంది, రాష్ట్రం మొత్తాన్ని కల్తీమద్యం, గంజాయి, మాదకద్రవ్యాలకు కేరాఫ్ అడ్రస్‌గా మార్చారు. కేంద్రప్రభుత్వ సాయంతో సంబంధం లేకుండా రైతుభరోసా కింద ఏటా ప్రతి రైతుకి రూ.12,500లు ఇస్తానని జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ ఏమైపోయిందన్నారు. నీ ఓటమి అంగీకరించేందుకు నువ్వు సిద్ధంగా ఉండాలని తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాధవ నాయుడు, మాజీ ఎంపీటీసి ఎస్ఎన్ గోవిందరెడ్డి, గుట్టూరు మాజీ సర్పంచ్ సూర్యనారాయణ, మాజీ సింగల్ విండో అధ్యక్షులు ఆంజనేయులు, మాజీ ఎంపీపీ నరసింహులు, మాజీ సర్పంచ్ సోమశేఖర్, మాజీ ఎంపీపీ నరసింహులు, గుట్టూరు శ్రీనివాసులు, క్రిష్టప్ప, ఎగువగడ్డ కృష్ణ మూర్తి, కొండారెడ్డి, చిన్నపోతన్న, రంగనాథ్ గౌడ్, వీరచిన్న నాగభూషన, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత న్యాయ సేవ సదస్సు



**రామగిరి మేజర్ న్యూస్:** టింబక్టు కలెక్టివ్ సంస్థ మహిళా శక్తి సొసైటీ ఆధ్వర్యంలో రామగిరి మండలం కొత్తపల్లి గ్రామంలో సోమవారం ఉచిత న్యాయ సేవా సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది .మహిళా శక్తి సొసైటీ అధ్య క్షురాలు ఎస్ వహీదా ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా సొసైటీ పాలకవర్గం, సిబ్బంది, మద్యపానం గృహహింస వల్ల మహిళలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, అలాగే ఆ ఇబ్బందులను ఎలా పరిష్కరించాలి, ఎలాంటి చట్టాలు ఉన్నాయి అనే వాటి మీద అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే వీటి మీద ఒక నాటకాన్ని వేయడం జరిగింది. సొసైటీ ప్రధాన కార్య నిర్వహణ అధికారి కవిత మాట్లాడుతూ సమాజంలో మహిళల యొక్క పాత్ర గురించి క్లుప్తంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహాశక్తి సీఈవో రమీజా ,టింబక్టు కలెక్టివ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం




**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గుమ్మయ్యగారిపల్లెలో ఎన్ఎస్ఎస్ ప్రతేక శిబిరం ఐదవ రోజు లో భాగంగా శ్రీకృష్ణ దేవరాయ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి విజయలక్ష్మి, ఎన్ ఎస్ ఎస్ పీవో ఆజాద్ వారి పర్యవేక్షణలో 'ఎయిడ్స్ నివారణ' పై అవగాహన సదస్సు, ర్యాలీ మరియు మానవహారం ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు చేత నిరహించారు. గుమ్మ య్యగారిపల్లె గ్రామం లో పుర వీధులగుండా వాలంటీర్లు ఎయిడ్స్ కు మందు లేదు నివారణ ఒక్కటే మార్గం, ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం, ఎయిడ్స్ భూతన్ని తరిమి కొడతామ్, ఎయిడ్స్ వ్యాధి గ్రాస్తులపట్ల జాలి చుబుదాం, వివక్షతను తొలగిద్దాం అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు.ఎస్పివియమ్ డిగ్రీ కళాశాలలో ఎయిడ్స్ నివారణ పై ర్యాలీ : శ్రీ రాజీవ్ కాలనీ లో ఐదవరోజు ఎన్ ఎస్ ఎస్ ప్రత్యేక శిబిరం లో భాగంగా పీవో రఘు నాథరెడ్డి, మరియు బాలమోహన్ పర్యవేక్షణలో ప్రిన్సిపాల్ భక్తవత్సలం నేతృత్వంలో ఎయిడ్స్ నివారణ పై అవగాహన మరియు ర్యాలీ నిర్వహించారు.

## చేనేత కుల ముఖ్య నేతలతో

# చరణ్ రెడ్డి సమావేశం



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** సోమందేపల్లి మండల చేనేత కుల ముఖ్య నేతలతో మంత్రి ఉషశ్రీ భర్త చరణ్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి నాయకులు, చేనేత కుల ముఖ్య నేతలు అయినటువంటి మాజీ సర్పంచ్ డిసి ఈశ్వరయ్య, డిసి వెంకటేష్, జడ్పిటిసి డిసి అశోక్‌లతో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. చరణ్ రెడ్డి వీరితో సమావేశం ఏర్పాటు చేసుకోవడంతో ప్రాముఖ్యత సంతరించుకుంది. ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్యే శంకర్ నారాయణ కు ఎలాగైతే సపోర్ట్ చేస్తున్నారో మాకు కూడా అలాగే సపోర్ట్ చేయాలని ప్రతి ఒక్క వైసీపీ నాయకుల వద్దకు చరణ్ రెడ్డి వెళ్లి అందర్నీ కలుపుకునే విధంగా ముందుకు సాగిపోతున్నారు. ఎలాగైనా పెనుగొండ కోటలో ఈసారి కూడా వైసీపీ జెండా ఎగురు వేయాలని ఉషశ్రీ చరణ్ తన వంతు భాగంగా ఆత్మీయ పలకరింపు కార్యక్రమం తో ప్రతి ఒక్క మండలంలో కూడా కలియ తిరుగుతున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ డీసీ ఈశ్వరయ్య, డిసి వెంకటేష్, జడ్పిటిసి డిసి అశోక్, సోమందేపల్లి మండల మాజీ కన్వీనర్ వెంకటరత్నం, యూత్ నాయకులు నరసింహమూర్తి, ఎంపీటీసీ పూజారి ఈశ్వరయ్య, మండల కన్వీనర్ నారాయణరెడ్డి, ఆదినారాయణ రెడ్డి, ఉప సర్పంచ్ వేణు ఇతర వైసీపీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## తుది ఓటర్లజాబితా

# ఆన్లైన్లో నమోదు చేయండి

**- ఆర్డీవో రమేష్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రస్తుతం ప్రభుత్వం ద్వారా వచ్చిన తుది ఓటర్ల జాబితా పై మరోసారి విచారణ జరిపి, ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలని ఆర్డీవో రమేష్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఆర్డిఓ కార్యాలయంలోని సమావేశ భవనంలో రూరల్ అర్బన్ బిఎల్ఓ లకు తుది జాబితా పై తీసుకోవలసిన అంశాలపై సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ఆర్డీవో, కమిషనర్లు మాట్లాడుతూ బిఎల్వోలకు పంపిణీ చేసిన తుది జాబితాను మరోసారి విచారణ చేపట్టి, ఏమైనా పొరపాట్లు, తప్పిదాలు ఉంటే వాటిని గుర్తించి, మరోసారి విచారణ చేపట్టి ఆన్లైన్లో నమోదు చేయాలని తెలిపారు. అంతేకాకుండా ఫారం-7,8 లలో బదిలీలు, మృతులు చేర్పులు, మార్పులు గల వాటిని కూడా పరిశీలించి ఆన్లైన్లో నమోదు చేయాలని తెలిపారు. బి ఎల్ ఓ లందరూ కూడా పారదర్శకత్వం కూడిన విధులు తప్పనిసరిగా నిర్వర్తించాలని లేనియెడల ఎన్నికల కార్యాలయము వారు కఠిన చర్యలు తీసుకుంటారని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులను తప్పనిసరిగా ఫారం-6 లో పొందుపరచాలని తెలిపారు. ఎన్నికల కార్యాలయం నుండి నామినేషన్ వచ్చేంతవరకు ఈ విధులను బిఎల్వోలు తప్పనిసరిగా నిర్వర్తించాలని తెలిపారు. ఎరూరల్ పరిధిలో పురుషులు, స్త్రీలు ఓటర్లు 34,116 మంది ఉన్నారని, పట్టణంలో పురుషులు, స్త్రీలు ఓటర్లు 1,03,229 మంది ఉన్నారని తెలిపారు. బి ఎల్ వోలు మీ మీ పోలింగ్ స్టేషన్లకు సంబంధించిన ఓటర్ జాబితా సక్రమంగా ఉండేటట్లు జాగ్రత్త వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులు ప్రభుత్వ రథసారథులు...

## – ఆంధ్ర ప్రదేశ్ ఉద్యోగుల సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన జిల్లా జాయింట్ కలెక్టర్..



పుట్టపర్తి కలెక్టరేట్ మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం పుట్ట పర్తి తాలూకా శాఖ యూనిట్ ఆధ్వర్యంలో రూపొందించిన 2024 క్యాలెండర్ ను జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ ఉద్యోగ సంఘం నాయకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి క్యాలెండర్ రూపొందించినందుకు జాయింట్ కలెక్టర్ అభినందించారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ పాలనలో ఉద్యోగులు రథసారధులాంటివారని ప్రభుత్వ యంత్రాంగంలో పనిచేసే ప్రతి ఒక్కరూ అంకిత భావంతో నిజాయితీగా ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని తెలిపారు. ముఖ్యంగా అర్హులైన వారందరికీ పారదర్శకంగా ప్రభుత్వ సంక్షేమ ఫలాలను అందజేయడంలో ఆయా శాఖల ఉద్యోగులు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ లక్ష్యసాధనకు ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకమని జిల్లా , రాష్ట్ర అభివృద్ధికి ఉద్యోగులు సంపూర్ణ సహకారాలను అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు వి.బి. భాస్కర్ రెడ్డి, తాలూకా అధ్యక్షులు లక్ష్మీనారాయణ రెడ్డి ,గౌరవ అధ్యక్షులు వై . ఫక్రొద్దీన్, వైస్ ప్రెసిడెంట్ లు చంద్ర నాయక్, చంద్రకళ, చంద్ర, కోశాధికారి నిరంజన్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ లు మల్లికార్జున లక్ష్మయ్య, సూర్యనారాయణ, రమణారెడ్డి , కాటమయ్య పాల్గొన్నారు.

# స్టార్టర్ చోరీ.. పోలీసులకు ఫిర్యాదు

నల్లమాడ, మేజర్‌న్యూస్ : నల్లమాడ పంచాయతీ పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన రైతు మాధవరెడ్డి కొర్లకుంటలో ఉన్న బోరుకు ఏర్పాటు చేసిన 71/2 హెచ్‌పీ గల విద్యుత్ స్టాటర్‌ను గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించినట్లు రైతు స్థానిక పోలీస్ స్టేషన్‌లోఫిర్యాదు చేశారు. గుర్తు తెలియని వ్యక్తులు రాత్రి వేళలో బోరుబావుల వద్ద స్టాటర్లు, కేబుల్ వైర్లు చోరీలకు పాల్పడుతున్నారని రైతు మాధవరెడ్డి వాపోయాడు. పోలీసులు వారిపై నిఘా ఉంచి స్టాటర్ చోరీకి పాల్పడిన వారిని అరెస్ట్ చేసి తగిన చర్యలు చేపట్టాలని రైతు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

# మాజీ వార్డు మెంబరు మృతి : సామకోటి ఆది నివాళులు



ఓబుళదేవరచెరువు, మేజర్‌న్యూస్ : మండలంలోని నారప్పగారిపల్లి గ్రామానికి చెందిన మాజీ వార్డు మెంబరు, టిడిపి సీనియర్ నాయకులు గంగిరెడ్డి సోమవారం ఆకస్మికంగా మృతి చెందారు. ఈ విషయం తెలుసుకొన్న జిల్లా తెదేపా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ గ్రామానికి చేరుకొని మృతుడి భౌతికఖాయంపై పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రూ. 5వేలు ఆర్థిక సాయం అందజేశారు. కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని ఆయన భరోసా కల్పించారు. నివాళులర్పించిన వారిలో ఎంపీటీసీ శ్రీనివాసులు, సర్పంచ్ శంకర్‌రెడ్డి, సాంబ, నారపరెడ్డి, రఘునాథరెడ్డి, నాగరాజు, వెంకట్రాముడు, రమణ నాయకులు ఉన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం..

ముదిగుబ్బ, మేజర్ న్యూస్: మండల పరిధిలోని మలకవేమల సబ్ స్టేషన్‌లో చేపట్టనున్న అదనపు సౌకర్యాలు కల్పన, మరమ్మత్తుల కారణంగా మంగళ వారం ఉదయం 7 గంటల నుండి సాయం కాలం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడ నుందని విద్యుత్ శాఖ ఏఈ శివతేజ తెలిపారు. సబ్ స్టేషన్ పరిధిలోని రైతులు, విద్యుత్ వినియోగ దారులు సహకరించాలని ఏఈ కోరారు.

# పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించండి..



అమడగూరు, మేజర్ న్యూస్ : మండలంలోని పోలింగ్ బూతుల్లో మౌలిక సదుపాయాలు కల్పిం చాలని పుట్టపర్తి నియోజకవర్గ ఈ ఆర్ ఓ భాగ్యరేఖ పేర్కొ న్నారు. సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో బిఎల్ ఓ, సూపర్వైజర్లతో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఈఆర్వో భాగ్యరేఖ మాట్లాడుతూ త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మండలంలోని అన్ని పోలింగ్ బూత్ లలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఇప్పటి నుంచే బి ఎల్ వో లు, సూపర్వైజర్లు దృష్టి సారించాలని తెలిపారు. అలాగే మండ లంలో ఓటర్లు చేర్పు లు, మార్పులపై బిఎల్ ఓ లకు తగు సూచనలు చేశారు. ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద ఇప్పటికే బిఎల్ వో లు ఓటర్ లిస్టులను ప్రదర్శించారని, వాటిలో ఏవైనా తప్పులుంటే ఫిర్యాదులు చేసుకోవచ్చన్నారు. ఇప్పటికే మండలంలో అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ లిస్టులు ప్రదర్శించామన్నారు. బిఎల్వోలు, సూపర్వై జర్లు ఇప్పటి నుంచే పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో తహసి ల్దార్ వెంకటరెడ్డి, ఆర్ఐ ఈశ్వరయ్య, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెదేపా అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీ రక్షణ చట్టం

## – తెదేపా జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ

నల్లమాడ, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలోని బీసీలపై కక్షసాధింపులు, దాడులు జరుగుతున్నాయని, బీసీల రక్షన తెదేపాతోనే సాధ్యమని, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఎస్సీ,ఎస్టీల మాదిరిగా బీసీల రక్షణ కోసం బీసీ రక్షణ చట్టాన్ని తీసుకురావడం జరుగుతుందని తెదేపా జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలిచింది తెదేపానే అని, ఆ వర్గాలకు రిజర్వేషన్లు తీసుకొచ్చిన ఘనత ఎన్టీఆర్ ది అన్నారు. గత ప్రభుత్వ హయాంలో కార్పొరేషన్లు ఏర్పాటు చేసి, నిధులు కేటాయించారని, వైసీపీ ప్రభుత్వం వచ్చాక ఒక్క రూపాయి కూడా కార్పొరేషన్లకు ఇవ్వకుండా నీరుగార్చినట్లు విమర్శించారు. బీసీలంతా ఏకతాటిపైకి వచ్చి, రానున్న ఎన్నికలలో చంద్రబాబు



నాయుడును గెలిపించుకొని ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత బీసీలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగభూషణం నాయుడు, మహిళా నాయకురాలు మణికుమారి, శ్రీనివాసులు, బాబావలీ, శ్రీనివాసరెడ్డి, రామ్మోహన్, కిరణ్‌కుమార్, వెంకటరాముడు, నాగరాజు, రమణ తదితరులు పాల్గొన్నారు.

# జయహో బిసి సదస్సును జయప్రదం చేయండి



అగళి మేజర్ న్యూస్ : అగళి లోని శ్రీ కన్యాకాపరమేశ్వరి కల్యాణమండపం లో మంగళవారం ఉదయం 10:30 గంటలకు నిర్వహించే జయహో బిసి సదస్సు ను విజయవంతం చేయాలని జడ్పీటీసీ ఉమేష్, కన్వీనర్ కుమార్ స్వామి తెలిపారు. మడకశిరా నియెజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి సత్య సాయి జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు బికె పార్థసారథి మాజీ మంత్రి పరిటాల సునీతమ్మ మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ప్రధాన కార్యదర్శి అంబికా లక్ష్మీనారాయణ మడకశిర అబ్జర్వర్ పులివెందుల పార్ధసారథి రెడ్డి హాజరౌతారన్నారు. మండలం నుంచి అధిక సంఖ్యల్లో నాయకులు కార్యకర్తలు హాజరై సభను విజయవంతం చేయాలని వారు కోరారు.

# ప్రభుత్వ బాలికల కళాశాలలో అటల్ టింకరింగ్ ల్యాబ్ ప్రారంభం



కదిరి, మేజర్ న్యూస్ : పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ యం.యస్. ప్రశాంత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన అటల్ టింకరింగ్ ల్యాబ్ ను సోమవారం మండల విద్యాధికారులు చెన్న కృష్ణ, ఓబులరెడ్డిల చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రశాంత్ మాట్లాడుతూ ఇంజనీర్లు చేసే పెద్ద పెద్ద స్మార్ట్ ప్రాజెక్టులను విద్యార్థులు చిన్న నమూనా లుగా చేసి ప్రదర్శించారన్నారు. ఎంతో ఆకర్షణీయంగా ఉన్న ఈ ప్రాజెక్టులను సోమ, మంగళవారం ప్రదర్శించడం జరుగు తుందని, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవా లని కోరారు. కాగా విద్యార్థులు చేసిన 3డి ప్రింటర్స్, స్మార్ట్ స్ట్రీట్ లైట్స్, స్మార్ట్ ఇరిగేషన్, రైన్ డిటెక్టర్, స్మార్ట్ బ్రిడ్జ్, సోలార్ ప్రాజెక్ట్, స్మార్ట్ విలేజ్, ఆటోమేటిక్ రైల్వే గేటు, రోడ్డు ప్రమాదాల నివా రణ తదితర అంశా లపై చేసిన ప్రాజెక్టులు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు చేసిన ప్రాజెక్టులు ఎంతో ఆకర్షణీయకరంగా ఉన్నాయని విద్యాధికారులు వారిని అభినం దించారు. ఈ కార్యక్ర మంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# గోల్డ్ మెడల్ సాధించిన సివి మనిష్ కుమార్

కదిరి, మేజర్ న్యూస్, : జనవరి 27,28 తేదీ లలో 6 వ విపా నేషనల్ తైక్వాండో ఛాంపియన్షిప్ 2024 బెంగళూరు లో నిర్వహించగా అండర్ -14 (38 కేజీ) విభాగం లో. సివీ కృష్ణమూర్తి అడ్వకేట్ మనవడు సివి మనీష్ కుమార్ గోల్డ్ మెడల్ సాధిం చాడు. పుమ్ సే అండర్-14(38 కేజీ) విభాగం లో సిల్వర్ మెడల్ సాధించాడు. మనీష్ ఓయాసిస్ స్కూల్ హైదరాబాద్ లో కోచ్లు భాస్కర్, నాగరాజ్ ఆధ్వర్యంలో



గత 2 సంవత్సరాల నుండి సాధన చేస్తు న్నాడు. గోల్డ్ మెడల్ సాధించినందుకు చిన్నపిల్లల డాక్టర్ డాక్టర్ సి వి మదన్ కుమార్, కుటుంబ సభ్యులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# జటాయువు ఘాట్ అభివృద్ధికి సహకరించండి

## – మంత్రిని కోరిన రమానందన్



లేపాక్షి మేజర్ న్యూస్:– మండల కేంద్రానికి సమీపం లోని బింగిపల్లి వద్ద చారిత్రక ప్రసిద్ధిగాంచిన జటాయువు ఘాట్ అభివృద్ధికి సహకరించాలని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని లేపాక్షి ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ రమానందన్ కోరాడు. సోమవారం తిరుపతిలో మంత్రిని కలిసిన రమా నందన్ పుష్ప గుచ్చాలను అందజేసి తనకు లేపాక్షి ఆలయ చైర్మన్ పదవి రావడానికి సహకరించి నందుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మంత్రితో లేపాక్షి ఆలయ అభివృద్ధిపై చర్చించారు .మోక్షఘాట్ అభివృద్ధికి టీటీడీ నిధులు కేటాయించడం జరిగిందన్నారు. అయితే సంబంధిత గుత్తేదారు మృతి చెందడంతో అభివృద్ధి పనులు ఆగిపోయాయి అన్నారు. టీటీడీ అధికారులతో చర్చించి మోక్షఘాట్ పునర్ నిర్మాణ పనులను జరిగే విధంగా చర్యలను తీసుకోవాలని మంత్రిని కోరారు.అదేవిధంగా లేపాక్షి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. లేపాక్షిలో నంది ఉత్సవాలను నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని మీ సహకారం లేపాక్షి కి ఎల్లవేళలా ఉండాలని మంత్రికి రమానందన్ తెలియజేశారు.

# నేడు సిడబ్ల్యూసి సభ్యులు రఘువీరా సారథ్యంలో సమావేశంకు తరలిరండి

## – జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుధాకర్



మడకశిర మేజర్ న్యూస్ : సిడబ్ల్యుసి సభ్యులు డాక్టర్ నీలకంఠాపురం రఘువీరారెడ్డి సారథ్యంలో పట్టణంలోని నీలకంఠ శీతల గడ్డంగి ఆవరణంలో మంగళవారం నియోజకవర్గస్థాయి పార్టీ సమావేశాన్ని ఏర్పాటు చేశామని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ పేర్కొన్నారు. ఈసమావేశం ఉదయం 11:00 గంటలకు ప్రారంభం కానున్న నేపథ్యంలో నియోజకవర్గ పరిధిలోని పార్టీ శ్రేణులు అందరూ కలిసికట్టుగా తప్పని సరిగా హాజరుకా వాలని ఆయన పిలుపునిచ్చారు.కావున, నియోజక వర్గంలోని 05 మండలాలోని ప్రతి గ్రామం నుండి , నగర పంచాయతీ లోని ప్రతి వార్డు నుండి పార్టీ శ్రేణులు తప్పనిసరిగా హాజరుకావాలని మాజీశాసనసభ్యులు,కాంగ్రెస్ పార్టీ రథసారథిసుధాకర్ కోరారు.

# గడ్డివామి దగ్ధం

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : మండలం పరిధిలోని సిద్దారంపురం గ్రామంలోని పెయింటర్ బోయ రాముడు గడ్డివాముకు గుర్తుతెలియని వ్యక్తులు సోమవారం నిప్పు పెట్టారు. దాదాపు రూ.60,000 విలువచేసే పశుగ్రాసం పూర్తిగా కాలిపోయింది. కరువు కాటకాలలో మూగజీవాలకు పశుగ్రాసం లేకుండా కాలి బూడిదైందని ప్రభుత్వం సాయం అందించాలని బోయ రాముడు బోరుమని విలపించాడు.



# విద్యార్థులు నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి

- యువత స్వామి వేకానందుడిని స్ఫూర్తిగా తీసుకోవాలి
- కదిరి తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్

**కదిరి, మేజర్‌న్యూస్ :** విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని కదిరి తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ విద్యార్థినీ, విద్యార్థులకు సూచించారు. సోమవారం పట్టణంలోని అమృత పంక్షన్ హాల్ నందు టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటుడిగ్రీ కళాశాలలో విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు నాయకత్వ లక్షణాలపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు ముఖ్య అతిథిగా కందికుంట వెంకటప్రసాద్, జనసేన నాయకులు, బ్లూమూన్ విద్యా సంస్థల చైర్మన్ మంచు శివశంకర్‌లు హాజరయ్యారు. కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు సమయ పాలన పాటించాల ని, తద్వారా ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు. స్వామి వివేకానందుడిని ఆదర్శంగా తీసుకోవా లని, ఆయన సూక్తులను విద్యార్థులకు వివరించారు. నేటి సమాజం ఆధునిక టెక్నాలజీతో నడుస్తోందని, గతంలో తాము విద్యార్థులుగా ఉన్న సమయంలో టెలివిజన్ చూసిన పరిస్థితి లేదని, కేవలం రెడియో సమాచారంతో దేశంలో ఏం జరుగుతుందో తెలుసుకొనే వారమని, క్రికెట్ సైతం రేడియో ద్వారా వినేవారమన్నారు. ప్రస్తుతం నాగరికతలో భిన్న పరిస్థితులు ఉన్నాయని, యువత కేవలం చేతిలో ఉన్న సెల్ ఫోన్‌లోనే క్షణాలలో అన్ని తెలుసుకొనే టెక్నాలజీ వచ్చిందన్నారు. యువత విద్యలో రాణిస్తే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని సూచించారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుని దగ్గరుండి చూశానని, ఆయన నాయకత్వంలో పనిచేయడం గర్వించ దగ్గ విషయం గా ఉందన్నారు. బ్లూమూన్ చైర్మన్ మంచు శివశంకర్ మాట్లాడుతూ విద్యార్థులు నాయకత్వ లక్షణాలు పెంపొందించు కోవాలని సూచించారు. చదువుకొన్న యువత రాజకీయాలలో రానిస్తే విలువలతో కూడిన మంచి పాలనను అందించవచ్చన్నారు. చదువుకొన్న యువ త అభివృద్ధి భాగస్వామ్యులు కావాలని సూచించారు. అనంతరం విద్యార్థులు ముఖ్య అతిథులను పూల మాలలు, దుశ్శాలువలతో సన్మానించారు. కార్యక్రమంలో కవి ఉద్దండం చంద్రశేఖర్, నాయకులు, అహ్మద్‌వలీ, ఆయూబ్ ఖాన్, టీఎన్ఎస్ఎఫ్‌నాయకులు సల్మాన్‌ఖాన్ పాల్గొన్నారు.



జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 6301107116

# కూడేరు ఎస్సైపై చర్యలు తీసుకోండి..

- జిల్లా ఎస్పీని కోరిన కడదర కుంట గ్రామ వాసులు
- తమ పొలానికి దారి ఇవ్వమంటే దుర్భాషలాడుతూ వేధిస్తున్నాడు
- కన్నీరు మున్నీరుగా విలపించిన బాధితులు

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లాలోని కూడేరు మండలం కడదరకుంట గ్రామానికి చెందిన గోవిందమ్మ జిల్లా ఎస్పీని సోమవారం స్పందనలో కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. కూడేరు ఎస్సై తమను వేధిస్తున్నాడని తమ పొలానికి దారి వదలమని అడిగినందుకు తమపై దౌర్జన్యానికి పాల్పడుతున్నారని కన్నీరు మున్నీరుగా విలపించారు. ఈ సంఘటనకు సంబంధించి జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ను కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం వారు మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈనెల 25వ తేదీన కోడేరు ఎస్సై సత్యనారాయణ తమ కుమారుడిని పోలీస్ స్టేషన్కు రమ్మని పిలిచాడు అన్నారు. తాము తన భర్త నారాయణస్వామి ఆడపడుచు లక్ష్మీదేవితో కలిసి వెళ్ళగా తమ పొలానికి సమీపంలో ఉన్న సుభాష్ తమను వేధిస్తున్నాడని తమ పొలానికి వెళ్లేందుకు దారి ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఆయనకు తెలియజేశాము. విషయం తెలిసిన ఎస్సై తమను నానా దుర్భాషలాడుతూ విచక్షణ రహితంగా తన భర్త నారాయణ స్వామి పై దాడి చేశాడని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది. అనంతరం తాము తమ పొలానికి వెళ్ళగా అక్కడికి తన సిబ్బందితో చేరుకున్న ఎస్ఐ తమను అక్కడ కూడా ఇష్టం వచ్చినట్లు చెప్పుకోలేని భాషలో దుర్భాషలాడుతూ విచక్షణారహితంగా దాడికి పాల్పడినట్లు బాధితులు వాపోయారు. తన కొడుకు వేరే ఊరికి వెళ్ళాడని చెప్పగా వాడు వచ్చేంతవరకు నువ్వు స్టేషన్లో ఉండాల్సిందేనని రుకు జారీ చేసినట్లు కన్నీటి పర్యంతమయ్యింది. తన కొడుకు రేపు ఉదయానికి వస్తాడని చెప్పగా జుట్టు పట్టుకొని లాక్కొని వెళ్లి జీపులో ఎక్కించారని వాపోయింది. ఈ అంశానికి సంబంధించి అనేకసార్లు ఉన్నతాధికారుల దృష్టికి కూడా సమస్యను వివరించేందుకు ప్రయత్నించగా వారు పట్టించుకోలేదన్నారు. దీంతో తన కోడలి సహాయంతో 1902 నంబర్కు ఫోన్ చేసి తమకు జరిగిన



అన్యాయాన్ని వివరించడం జరిగిందన్నారు. తమ ఆడపడుచుకు సంబంధించిన భూమిని దానికి ఆనుకుని ఉన్న మరో భూ యజమాని దీనికి సంబంధించిన పొలంలో తిరిగేందుకు అనుమతించకపోవడంతో ఈ వివాదం పెద్ద ఎత్తున రేగుతోందని తమకు న్యాయం చేయాలంటూ జిల్లా ఎస్పీని వేడుకోవడం జరిగిందన్నారు. ఈ అంశానికి సంబంధించి గతంలో తమ పొలానికి వెళ్లేందుకు కూడా రాస్తా ఉన్నట్లు రెవెన్యూ రికార్డులలో నమోదయి ఉందని వారు తెలిపారు. ఎస్సై సత్యనారాయణ లంచాలకు అలవాటు పడి తమలాంటి బాధితులను వేధించడం అవతలి వారి నుంచి లంచాలను తీసుకొని తమపై దూషణలకు దిగడం తమను ఒత్తిడిలకు గురి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నారని వాపోయారు. తమకు సారి ఇవ్వమని కోరినందుకు తన పరపతిని ఉపయోగించి అధికార బలంతో తమలాంటి నోరులేని వారిపై దౌర్జన్యానికి పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంలో బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని వారు కోరారు.

## ఓటర్ల జాబితాపై పర్యవేక్షించండి



గాండ్లపెంట, మేజర్ న్యూస్: మండల వ్యాప్తంగా తప్పుల తడక గా మారిన ఓటర్ల జాబితా పై బూత్ కన్వీనర్లు పర్యవేక్షించాల్సిందిగా తెలుగు దేశం పార్టీ హిందూపూరం పార్ల మెంట్ మహిళా జనర ల్ సెక్రెటరీ రామల క్ష్మమ్మ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తెలుగు దేశం పార్టీ కార్యా లయంలో బూత్ కన్వీనర్ల సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళ జనరల్ సెక్రెటరీ రామ సుబ్బమ్మ మాట్లాడు తూ ఓటర్ల జాబితాలో చోటు చేసుకున్న అవక తవకలను పరిశీలిం చాలన్నారు. ముఖ్యం గా చనిపోయిన వారు, డబుల్ ఎంట్రీలు తది తర సమస్యలపై క్షుణ్ణంగా పరిశీలిం చి, అలాంటి వారిపై అభ్యంతరాలు తెలపా లన్నారు. అనంతరం ఓటర్ల జాబితాలో చోటు చేసుకొన్న అవకతవకలపై తహశీల్దార్ హమీద్ బాషాకు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్ర మంలో మండల కన్వీనర్ కొండయ్య, మాజీ ఎంపీపీ గంగరాజు, గ్రామ అధ్యక్షుడు లోకేష్, బూత్ కన్వీనర్ ప్రసాద్, బూత్ కన్వీన ర్ అక్రమ భాషా, రమేష్, చంద్ర, బూత్ కన్వీనర్ కృష్ణనాయక్, బూత్ కన్వీనర్ పరిమిల, వేపరాల తండా ఆంజనేయులు నాయక్, నర్సారెడ్డి, నరసింహులు, రమేష్ నాయుడు, పవన్, ఈశ్వరమ్మ, ప్రమీల, కాకర్ల రవీంద్రారెడ్డి, దొనకొండ ఆనంద్, రమణారెడ్డి, దాదా పీర్, బోరు రవీంద్రా రెడ్డి, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు , కార్యకర్తలు తదిత రులు పాల్గొన్నారు.

## ఓటరు నమోదులో
# సవరణలు సరిచూసుకోండి : ఆర్డీవో

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాల యంలో సోమవారం రెవెన్యూ, బిఎల్ వో అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఆర్డిఓ భాగ్య రేఖ



మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న ఓటర్ నమోదులో, మార్పులు, చేర్పులు, మరణాలు లాంటి సమస్యలు ఉంటే సరిచేసుకోవాలని ఆమె సూచించారు. సంబంధిత బిఎల్ ఓలు క్షుణ్ణంగా క్షేత్రస్థా యిలో పరిశీలించా లన్నారు. సమస్యలు ఉంటే సకదిద్దుకో వాలని చెప్పారు. ఏవైనా సమస్యలు ఉంటే సంబంధిత దృష్టికి తేవాలని పేర్కొ న్నారు. ఈ కార్యక్ర మంలో తహసిల్దార్ రామనాథరెడ్డి, వీఆర్వోలు ఉన్నారు.

## పెండింగ్ బకాయిలు చెల్లించాలి : అపస్

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఉపాధ్యాయులకు పెండింగ్లో ఉన్న అన్ని రకాల బకాయిలను వెంటనే చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం(అపస్ ) నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ఆపస్ అనంతపురం జిల్లా కార్యవర్గ సమావేశం సాయంత్రం 6 గంటలకు జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర గౌరవ సలహాదారులు టి. వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో ఆగిపోయిన ఇంగ్లీష్ పదోన్నతులు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు యాప్ ల భారాన్ని పూర్తిగా తొలగించి బోధనేతర పనులు తగ్గించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. జిల్లా అధ్యక్షురాలు కళ్యాణి మాట్లాడుతూ పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రి స్వామి మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ అమలు చేయాలని, 12వ పిఆర్సి ని కమిటీలతో కాలయాపన లేకుండా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## నల్లమాడ ఎస్సైగా రమేష్ బాబు బాధ్యతల స్వీకరణ

నల్లమాడ, మేజర్ న్యూస్ : నల్లమాడ పోలీస్ స్టేషన్ ఎస్సై గా రమేష్ బాబు సోమవారం బాధ్యతలు స్వీకరిం చారు.ఎన్నికలు సమీపిస్తున్న తరుణం లో ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు బదిలీల్లో భాగంగా పెనుగొండ కియో పోలీస్ స్టేషన్ నుంచి నల్లమాడకు బదిలీ కావడం జరిగింద న్నారు. అందులో భాగంగానే సోమవారం విధుల్లో చేరి బాధ్య తల స్వీకరించినట్లు తెలిపారు. ఈ సంద ర్భంగా ఎస్సై రమేష్ బాబు మాట్లాడుతూ మండలంలో ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి సమస్యలకు పరిష్కారం కృషి చేస్తారని పేర్కొన్నారు. అంతేకాకుండా అక్రమ మద్యం ఇసుక అక్రమ రవాణా, చౌక బియ్యం అక్రమ రవాణా, పేకాట, నాటు సారా తయారీ తదితర విషయాలపై ఉక్కు పాదం మోపుతామన్నారు. ఎంతటి వారైనా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. నూతన ఎస్ఐకి సిబ్బంది స్వాగతం పలికారు.

# ఓటరు జాబితాను క్షుణ్ణంగా పరిశీలించండి

**- జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** అధికారులు ఇచ్చిన ఓటరు జాబితాను క్షుణ్ణంగా పరిశీలించాలని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలక మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణము రూరల్ బూత్ కమిటీ సభ్యులతో సమావేశమయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ ఓటర్ జాబితాలో దొంగ ఓట్లు కానీ, డబుల్ ఓట్లు గాని ఉన్న యెడల వాటిని గుర్తించి తొలగించే దిశగా ఎలక్షన్ కమిషన్ దృష్టికి తీసుకొని వెళ్లాలని తెలిపారు. ఎక్కడ ఎటువంటి పొరపాట్లు జరిగిన నా దృష్టికి తీసుకొని రావాలని వారు పిలుపునిచ్చారు. ఇప్పటికే ఈ అధికార పార్టీ హయాంలో చాలా దొంగ ఓట్లు వందల సంఖ్యలో చేరాయని తెలిపారు. అనంతరం ధర్మవరం మండల కమిటీని వారు నియమించారు. కమిటీ అధ్యక్షులుగా నాగ సుధాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా గిరక చిరంజీవి, శివశంకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా చిరంజీవి, జయరాం రెడ్డి, శైలజ, రాజశేఖర్ రాజు, కార్యదర్శులుగా సుధాకర్, పెద్దన్న, శేక్షావలి,రవి, గోవిందరెడ్డి ,బాబు రెడ్డి, చిలకం సుధాకర్ రెడ్డి, సుబ్బన్న, మౌలాలి, సంయుక్త కార్యదర్శిగా రమేష్, రాజశేఖర్ రెడ్డి, రాజశేఖర్, నాగార్జున, అంగజాల వంశీ ,రాము, కృష్ణమూర్తి, ప్రతాప్ లు నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార వికాస విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెస్త శ్రీనివాసులు, పట్టణ నాయకులు అడ్డగిరి శ్యామ్ కుమార్, కార్యనిర్వాహన కమిటీ సభ్యులు కోటికి రామాంజి, పేరూరు శ్రీనివాసులు, దాడి తోట కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# చలో విజయవాడ యుద్ధభేరికి తరలిరండి

**-రాష్ట్ర ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది ఓబులేసు**



**రామగిరి మేజర్ న్యూస్:** చలో విజయవాడ యుద్ధభేరి మహాసభకు వేలాదిగా తరలిరావాలని ఏపీ ఎంఆర్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది ఓబులేసు పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ విజయవాడ నడిబొడ్డున జింకన గ్రౌండ్ నందు ఈనెల 31వ తేదీన 11 గంటలకు జరిగే మహాసభను జయప్రదం చేయాలని ఆయన కోరారు. రాష్ట్రంలోని ఎమ్మార్పీఎస్ శ్రేణులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా దళితులకు జరుగుతున్న దాడులను అరికట్టాలని ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధతకై కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపి న్యాయం చేయాలని, అదేవిధంగా రాజకీయ ప్రాధాన్యత మాదిగలకు సముచిత స్థానం కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎస్ ముత్యాలు, పాపిరెడ్డిపల్లి సీన, జయ ముత్యాలు, రామగిరి తిప్పన్న, చెర్లోపల్లి, నరసింహ, ఆదిశేషు, లోకేష్, వెంకటేశు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ప్రతి వ్యక్తి సేవా గుణమును అలవర్చుకోవాలి

**- యోగి ముక్తేశ్వరి మాతాజీ**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రతి వ్యక్తి సేవ గుణమును అలవర్చుకోవాలని అప్పుడే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని పరమపిత శ్రీ వెంకటరమణ చార్య గురువు ట్రస్ట్ వ్యవస్థాపకురాలు యోగి ముక్తేశ్వరి మాతాజీ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టూ టౌన్ సీఐ అశోక్ కుమార్ 35వ వార్డు కౌన్సిలర్ చింత మారుతి ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరమపిత శ్రీ వెంకటరమణాచార్య గురువు 12వ ఆరాధన మహోత్సవాల్లో సందర్భంగా నాలుగవ రోజు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణము వద్ద అన్నదాన కార్యక్రమాన్ని వారు చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ అన్నదానం చాలా విశిష్టమైన సేవ అని తెలిపారు. కేవలం అన్నదానం మాత్రమే మనిషికి ప్రతి జీవికి సంతృప్తి ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు తోపాటు వైస్ చైర్మన్ అశోక్ కుమార్, కార్యదర్శి రామాంజనేయ చారి, ఉపాధ్యక్షుడు మల్లికార్జున, కోశాధికారి నాగభూషణ పాల్గొన్నారు.

# గుడి కట్లు గోత్రాల క్యాలెండర్ ఆవిష్కరణ

**-పాల్గొన్న సిపిఐ రాష్ట్ర నాయకులు కురుబ జగదీష్**



**ధర్మవరం మేజర్ న్యూస్...** ధర్మవరం పట్టణంలో తారకరామాపురం అక్కమ్మ గారి గుడిలో మన గుడి కట్లు మన సాంప్రదాయం గోత్రాలతో కూడిన క్యాలెండర్ ను సిపిఐ రాష్ట్ర నాయకులు దేవరగుడి జగదీష్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముసుగు మధు పూజరప్ప పామాల కులశేఖర్ , పాల సూరి గుంజర శివయ్య , బుడగ వెంకట నారాయణ,ముసుగు మల్లికార్జున , పూజారప్ప ఏగు నాగేంద్ర, పూజరప్ప గస్తి అనిల్,పూజరప్ప గుంజర శివ, బులగుండ్ల చంద్రశేఖర్గోసే కుమార్, బాలగొండ గోపి పిక్కిలి మహేష్, కమలాకర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర నాయకులు దేవరగుడి జగదీష్ మాట్లాడుతూ కురుబ కుల సాంప్రదాయాలు కట్టుబాట్లు ఉట్టిపడే విధంగా క్యాలెండర్ ఉందని వీటిని ముద్రించిన రేవన సిద్దేశ్వర డొల్లుల బృందాన్ని అభినందించారు. అదేవిధంగా గత పురాతనం నుండి మన సంప్రదాయాలను, కట్టుబాట్లను భావితరాలకు అందిస్తున్న పూజారులకు, గురువయ్య లకు ప్రభుత్వం గౌరవ వేతనం ఇవ్వాలని కోరారు.

# కమిషనర్‌కు ఘనంగా వీడ్కోలు పలికిన వార్డు కౌన్సిలర్లు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** గత ఆరు నెలల కిందట మున్సిపల్ కమిషనర్ గా గుంతకల్ నుంచి ధర్మవరానికి బదిలీగా బండి శేషన్న వచ్చారు. అతి త్వరలో శాసనసభ ఎన్నికలు జరగనున్న దృష్ట్యా ఎన్నికల సంఘం రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కమిషనర్లను బదిలీ చేసింది. ఇందులో భాగంగా ధర్మవరం మున్సిపల్ కమిషనర్ బండి శేషన్నను తెనాలి మున్సిపల్ కమిషనర్ గా బదిలీ వేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కాచర్ల లక్ష్మి ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కు అభినందన, సత్కార సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లు, వార్డ్ కౌన్సిలర్లు మాట్లాడుతూ వచ్చిన కొద్ది నెలలకే ధర్మవరం మున్సిపాలిటీ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను సకాలంలో పూర్తి చేసిన ఘనత కమిషనర్ కే దక్కిందన్నారు. పట్టణ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, అందరిని కలుపుకొనే పోయే విధంగా విధులు నిర్వర్తించార ని తెలిపారు. మున్సిపల్ కార్యాలయ అధికారులు, సిబ్బంది మాట్లాడుతూ ఇప్పటికే బండి శేషన్న వారి విధుల కార్యక్రమాలలో రెండుసార్లు అవార్డు రావడం వారి ప్రగతికి నిదర్శనం అని తెలిపారు. కమిషనర్ వద్ద పరిపాలన విభాగ విషయాలు తెలుసుకొనే అవకాశం మాకు లభించడం జరిగిందన్నారు. అనంతరం చైర్మన్, వైస్ చైర్మన్లు, కోఆప్షన్ సభ్యులు, వార్డు కౌన్సిలర్లు మున్సిపల్ కార్యాలయ అధికారులు, సిబ్బంది, కాంట్రాక్టర్లు అందరూ కలిసి బండి శేషన్నను శాలువాతో పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం బండి చేసే మాట్లాడుతూ అందరి సహాయ సహకారాలతోనే ధర్మవరం పట్టణాన్ని అభివృద్ధి బాటలో నడపగలిగినానని, ఇందుకు ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి సహాయ సహకారాలు కూడా నాకు ఎంతో సహకరించారని తెలిపారు.

# ఇళ్ల స్థలాలు ఇవ్వండి

**-పవర్ లూమ్స్ కార్మిక సభ్యులు**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలంలో పవర్ లూమ్స్ కార్మిక సభ్యులు గోరంట్ల ఎమ్మార్వోకు కార్మికుల సమస్యల గురించి అధ్యక్షుడు సుధాకర్ అధ్యక్షుడు రామకృష్ణ మాట్లాడుతూ ఇండ్లకు బాడుగులు కట్టలేక నేత వస్త్రం ఎగమతి లేక కూలిగా పనిచేస్తున్న కార్మికుడు చాలా ఇబ్బందులు పడుతున్నారు. గత నెల కిందట జిల్లా కలెక్టర్‌ను స్పందన రూపంలో ఇవ్వడంతో గోరంట్ల ఉన్న కార్మికులను గుర్తించి గోరంట్ల మండలం ఎమ్మార్వో కార్మికులకు న్యాయం చేయాలని కలెక్టర్ ఆఫీసు నుండి మండల ఆఫీస్ కి ఇంఫాల్ కావడంతో కార్మికుల గురించి ఇండ్ల స్థలాలు ఏర్పాటు చేసే దిశలో ఇవ్వాలని కలెక్టర్ జారీ చేశారు. అందుకుగాను అప్లికేషన్ రూపంలో గోరంట్ల ఎమ్మార్వోకు 90మంది కార్మికులు అప్లికేషన్ ఇవ్వడం జరిగినది. ఇందులో పాల్గొన్న సభ్యులు సుధాకర్, రామకృష్ణ, శంకర బాబు, మహేష్, వెంకటేష్, శ్రీనివాసులు, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# అగ్రిగోల్డ్ బాధిత కుటుంబాలను ఆదుకోవాలి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** అనంతపూర్ జిల్లాలో అగ్రిగోల్డ్ బాధిత మరణించిన కుటుంబాలకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రకటించిన పది లక్షల రూపాయలను బాధితులకు అందజేసి ఆదుకోవాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నారాయణస్వామి సోమవారం కలెక్టరేట్లోని రెవెన్యూ భవన్లో జిల్లా కలెక్టర్ గౌతమికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి అగ్రిగోల్డ్ బాధిత మరణించిన కుటుంబాలకు పది లక్షల రూపాయలు ప్రకటించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారము రూ.10 లక్షలు వెంటనే అందజేయాలన్నారు. జిల్లావ్యాప్తంగా 23 మంది బాధిత కుటుంబాలు దరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రిగోల్డ్ ఏజెంట్స్ గురుమూర్తి, సంజీవప్ప, కనేకల్ ఎర్రిస్వామి తోపాటు పలువురు అగ్రిగోల్డ్ బాధితులు పాల్గొన్నారు.



## ప్రాక్టికల్స్ పేరుతో డబ్బు వసూలు చేస్తున్న కళాశాలపై చర్యలు తీసుకోవాలి..

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ప్రాక్టికల్ పేరుతో డబ్బులు వసూలు చేస్తున్న జిల్లాలోని ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన స్పందనలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతూరు పరమేష్ మాట్లాడుతూ ఇంటర్ చదువుతున్న విద్యార్థులకు ఫిబ్రవరి 5వ తేదీ నుంచి ప్రాక్టికల్స్ పరీక్షలు ప్రారంభం కానున్నాయని. దీన్ని అవకాశంగా తీసుకున్న చైతన్య, నారాయణ కళాశాలలో యాజమాన్యం ఇతర కళాశాలల నుంచి ప్రాక్టికల్స్ మార్కులు వేయడానికి లెక్చరర్స్ వస్తారని, వారికి డబ్బులు ఇవ్వాలి అని చెప్పి విద్యార్థులను ఒత్తిడి గురి చేస్తున్నారు ఒక్కొక్క విద్యార్థి నుంచి 2000 రూపాయల వరకు వసూలు చేస్తున్నారని వివరించారు. ఈ సమస్యపై అనేకసార్లు జిల్లాలో విద్యాశాఖ అధికారులకు చెప్పినప్పటికీ స్పందించడం లేదని, ప్రాక్టికల్స్ సందర్భంగా డబ్బులు వసూలు చేస్తున్న కళాశాలలో డబ్బులు ఇవ్వనటువంటి విద్యార్థులను మానసికంగా నైతికంగా ఒత్తిడి గురి చేస్తున్నారు విద్యార్థులు ఒత్తిడి గురి చేస్తున్న కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సిద్దు, గిరి నగర అధ్యక్షుడు భీమేష్,సోము తదితరులు పాల్గొన్నారు.

## చిన్న జలాలపురంలో సిపిఐ నూతన కమిటీ ఎంపిక



శింగనమల మేజర్ న్యూస్ : శింగనమల మండల పరిధిలోని చిన్న జరాలపురం, నాగలగుడం తండా, గ్రామాలలో సిపిఐ నియోజ కవర్గ కార్యదర్శి నారాయణస్వామి ఆధ్వర్యంలో సోమవారం సిపిఐ గ్రామ కమిటీని ఎన్ను కొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో సిపిఐని బలోపేతం చేసేందుకు నూతన శాఖలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు, పార్టీకి శాఖలు పట్టుకొమ్మల్లాటివని తద్వారా పార్టీ బలపడుతుందన్నారు, ప్రజా సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కరుణ, చంద్రశేఖర్, శాఖ సభ్యులు పాల్గొన్నారు.

## సంసిద్ పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే విద్యార్థులపై మద్యం మత్తులో వార్డెన్ దాడులు

**– పాఠశాల గుర్తింపు రద్దుచేసి, క్రిమినల్ కేసు నమోదు చేయాలి**

**– డీఈఓ వి నాగరాజుకు విద్యార్థి సంఘం నాయకుల వినతి**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంత నగర శివారులోని సంసిద్ ఇంటర్నేషనల్ స్కూల్లో మద్యం మత్తులో హాస్టల్ వార్డెన్ పదవ తరగతి విద్యార్థులపై దాడులకు ఆ స్కూల్ యాజమాన్యం, ప్రిన్సిపాల్ నిర్లక్ష్యమే కారణమని, తక్షణమే ఆ పాఠశాల గుర్తింపు రద్దు చేసి, యాజమాన్యం పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిఈవో వి. నాగరాజుకు ఏఐఎస్ఎ రాష్ట్ర అధ్యక్షులు వేమన సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వేమన మాట్లాడుతూ సంసుద్ పాఠశాలలో గత కొన్ని నెలలుగా వార్డెన్ రవిశంకర్ రోజు రూమ్ లో మద్యం తాగుతూ పదవ తరగతి విద్యార్థులను విచక్షణ రహితంగా దాడులు చేసి తీవ్రంగా గాయపరిస్తున్న పాఠశాల యాజమాన్యం, ప్రిన్సిపల్ ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రశ్నించారు. విద్యార్థులకు ఏదైనా జరిగితే ఎవరు బాధ్యులని ప్రశ్నించారు. ఇంటర్నేషనల్ స్కూల్ పేరుతో విద్యార్థి తల్లిదండ్రుల నుండి లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేసి విద్యార్థుల భద్రతను సంసిద్ పాఠశాల యాజమాన్యం గాలికి వదిలేసిందని ధ్వజమెత్తారు. ఒకే క్యాంపస్ లోనే అమ్మాయిలను అబ్బాయిలను హాస్టల్ వసతి పర్మిషన్ ఎవరిచ్చారని ప్రశ్నించారు. మద్యం మత్తులో అమ్మాయిలకు జరగరానిది ఏమైనా జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. ఈ సంఘటన తప్పుదావ పట్టించడం కోసం యాజమాన్యం అక్కడ పనిచేస్తున్న వార్డెన్ రవిశంకర్ పైన ఆ రూరల్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయించారన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారులు కేవలం నోటీసులకే పరిమితమై కొన్ని విద్యాసంస్థలు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇస్మాయిల్ పాల్గొన్నారు.



## తాగుబోతులను విద్యాసంస్థలో పెట్టుకుని విద్యార్థులను కొట్టిస్తారా?

**– సంసిద్ ఇంటర్నేషనల్ స్కూల్ గుర్తింపును రద్దు చేయాలి**

**– డీఈఓ కార్యాలయం ఎదుట ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ ధర్నా**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : తాగుబోతులను విద్యాసంస్థల్లో పెట్టుకొని విద్యార్థులను చితకబాదుతున్న పట్టించుకోని సంసిద్ ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్యం పై క్రిమినల్ కేసు నమోదు చేసి, గుర్తింపు రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం డిఈవో కార్యాలయం వద్ద విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రమణయ్య ,కుళాయి స్వామి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పరమేష్ మాట్లాడుతూ సింసిద్ ఇంటర్నేషనల్ స్కూల్లో దాదాపు కొన్ని నెలల నుంచి అక్కడ పనిచేస్తున్న వార్డెన్ రవిశంకర్ సాయంత్రం అయితేనే మందు బాటిల్ తెచ్చుకొని తాగుతూ విద్యార్థులను ఇష్టానుసారం కొట్టడం జరిగిందన్నారు. లక్షల రూపంలో ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులు కొట్టించుకోవడానికి ఈ విద్యాసంస్థలకు చేర్చామా అని తల్లితండ్రులు బాధపడుతున్నారని తెలిపారు. ఇంటర్నేషనల్ స్కూల్ జాయిన్ చేపిస్తే మా విద్యార్థుల భవిష్యత్తు బాగుంటదని తల్లితండ్రులు లక్షల రూపాయలు ఫీజులు కట్టి సంసిద్ స్కూలుకు జాయిన్ చేపిస్తే తమ పిల్లలను ఇష్టానుసారంగా గత కొన్ని నెలల నుంచి కొడుతున్న అక్కడ ఉన్నటువంటి మేనేజ్మెంట్ ఏ మాత్రం కూడా పట్టించుకోలేదని మండిపడ్డారు. ఒకే క్యాంపస్ లోనే అమ్మాయిలను అబ్బాయిలను హాస్టల్ వసతి పర్మిషన్ ఎవరిచ్చారని ప్రశ్నించారు మద్యం మత్తులో అమ్మాయిలకు జరగరానిది ఏమైనా జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. ఈ సంఘటన తప్పుదావ పట్టించడం కోసం యాజమాన్యం అక్కడ పనిచేస్తున్న వార్డెన్ రవిశంకర్ పైన ఆ రూరల్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయించడం జరిగిందన్నారు . రవిశంకర్ తో పాటు విద్యా సంస్థల ప్రిన్సిపాల్ మరియు యాజమాన్యం పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఫీజు లేమో లక్షల రూపాయల వసూలు చేస్తున్న విద్యార్థులకు అక్కడ ఏమి కష్టాలు ఉన్నాయని కనీసం తెలుసుకోకుండా నిర్లక్ష్యంగా ఉన్న విద్యా సంస్థల యాజమాన్యాల చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆ ఆధారాలకు తీసుకొని సంసిద్ స్కూల్ను గుర్తింపు రద్దుచేసి యాజమాన్యం పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు వంశీ, మంజు ,పవన్, హరి, విశ్వ ,రారాజు, శామ్యూల్, ఎస్ఎఫ్ఐ నాయకులు సిద్దు ,గిరి, భీమేష్, సోము చంద్ర కాంత్, నందన్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్మోహన్ రెడ్డిని ఇంటికి పంపడానికి సిద్ధంగా ఉన్నాం..



రొళ్ల, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కుంచిటిగా ఒక్కలిగా సాధికార సమితి అధ్యక్షులు వి ఎం పాండురంగప్ప గారు శ్రీ సత్య సాయి జిల్లా మడకశిర నియోజకవర్గంలోని రొళ్ల మండల కేంద్రం నందు స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు జగన్ ఇచ్చిన హామీలు నెమరు వేసుకోవాలని వేసుకోవాలని వైసీపీ వాళ్లను ప్రజలు కౌరవులుగా చూస్తున్నారని వైసీపీ పాలనలో ప్రజల జీవితాలలో మార్పు రాలేదు వైసీపీ పాలనలో ప్రజలందరూ బాధితులే అబద్దాలతో మళ్ళీ అధికారంతో రావాలని చూస్తున్నారు ఐదేళ్ల పాలల్లో నా ఎస్సీ నా బీసీ అని చెప్పే జగన్మోహన్ రెడ్డి బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలకు ఏం చేశారని ఈ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అన్ని కార్పొరేషన్లు నిర్వీర్యం చేశారని ప్రతి సంవత్సరం డీఎస్సీ ఇస్తానన్న జగన్ మోహన్ రెడ్డి డీఎస్సీ జాబ్ కేలండర్ ఏమైందని 2.30 లక్షల ప్రభుత్వ ఉద్యోగుల భర్తీ ఏమైందని పోలవరం ప్రత్యేక హోదా విశాఖ స్టీల్ ఫ్యాక్టరీ సిపిఎస్ రద్దు హామీ ఏమైంది అని మద్య నిషేధించిన తర్వాతే ఓట్లు అడుగుతానన్న జగన్మోహన్ రెడ్డి చివరకు రాష్ట్ర మొత్తాన్ని కల్తీ మద్యం గంజాయి మాదకద్రవ్యాలకు కేరాఫ్ అడ్రస్ గా మార్చారు
అంగన్వాడీలకు తెలంగాణ ప్రభుత్వం ఇచ్చే వేతనం కంటే వెయ్యి రూపాయలు అదనంగా ఇస్తానన్న జగన్మోహన్ రెడ్డి నేడు వారిపై ఎస్మా చట్ట ప్రయోగించాడు.108-104 అంబులెన్స్ సిబ్బంది మున్సిపల్ కార్మికులు సర్వ శిక్ష అభియాన్ సిబ్బంది ఎందుకు రోడ్లెక్కి నిరాశన చేస్తున్నారో జగన్మోహన్ రెడ్డికి తెలియదా అని ప్రశ్నించారు గత ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి కుటుంబంలో ఎంతమంది చదువుకునే వారు ఉంటే అంతమందికి అమ్మ ఒడి హామీని జగన్మోహన్ రెడ్డి నిలబెట్టుకున్నాడ అని ప్రశ్నించారు. ఓటమిని అంగీకరించేందుకు నువ్వు సిద్ధంగా ఉండాలని తెలియజేసిన ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కుంచిటిగా ఒక్కలిగా సాధికార సమితి అధ్యక్షులు వి ఎం పాండురంగప్ప గారు మాజీ సర్పంచ్ సన్నమారేగౌడ్ మాజీ సింగల్ విండో డైరెక్టర్ రామన్న కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఏఐవైఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా కోట్రేష్..




రాయదుర్గం టౌన్ న్యూస్ : విజయవాడ లో సోమవారం ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో వాయిస్ ఆఫ్ యంగ్ ఇండియా–యువత ముందున్న సవాళ్ళ పై రాష్ట్ర సదస్సు నిర్వహించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ సిపిఐ భవన్ లో ఏఐవైఎఫ్ రాష్ట్ర స్థాయి కౌన్సిల్ సమావేశంలో సమావేశంలో ఏఐవైఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్. తిరుమలై, మాజీ జాతీయ కార్యదర్శి జి. ఈశ్వరయ్య, జాతీయ ఉపాధ్యక్షులు వలి ఉల్లా ఖాద్రి , రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పరుచూరి రాజేంద్ర ఎన్.లెనిన్ బాబు, మరియు ఆంధ్రప్రదేశ్ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ ఏఐవైఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా కోట్రేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాయదుర్గం తాలూకా ఏఐవైఎఫ్ ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్న నన్ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎన్నిక చేసినందుకు,రాష్ట్ర నాయకత్వానికి అనంతపురం జిల్లా నాయకత్వానికి సిపిఐ అనంతపురం జిల్లా నాయకత్వానికి విప్లవ అభినందనలు తెలిపారు.

## ఎంపీడీవోకి ఘన సన్మానం



తాడిమరి మేజర్ న్యూస్ : తాడిమరి మండల పరిషత్ కార్యాలయం నందు సోమవారం నాడు ఎంపీడీవో విజయలక్ష్మి బదిలీపై కర్నూలు జిల్లాకు వెళుతున్న సందర్భంగా ఆమెకు తాడిమర్రి ఎంపీపీ పార్టీలు భువనేశ్వర్ రెడ్డి అధ్యక్షతన మండల స్థాయి అధికారులు సచివాలయ సిబ్బంది ఉపాధి హామీ సిబ్బంది గ్రామ వాలంటీర్లు ఆమెకి ఘనంగా సన్మానం చేశారు. అనతరం తాడిమర్రి ఎంపీపీ మాట్లాడుతూ ఎంపీడీవో విజయలక్ష్మి ఉత్తమ అధికారిని ఆమె చేసిన సేవలను ఈ కార్యక్రమంలో కొనియాడారు ఆమె గత మూడు సంవత్సరాలుగా మండలంలో ఎంపీడీవో గా పని చేస్తూ చేసిన మంచి పనులను అభివృద్ధి చేసుకున్నారు అనంతరం వేసి ఆమెని ఘనంగా సత్కరించారు అనంతరం వీడ్కోలు పలికారు..

## చింత ఫలసాయం వేలం..

రొళ్ల, మేజర్ న్యూస్ : రొళ్ల మండలంలోని బీజీ హళ్లి గ్రామం తోపులో చింత ఫలసాయన్ని పంచాయతీ కార్యదర్శి శ్రీనాథ్ సోమవారం సచివాలయంలో స్థానిక సర్పంచ్ సదాశివప్ప అధ్యక్షతన వేలం పాట నిర్వహించారు. వేలం పాటలో అదే గ్రామానికి చెందిన మహేష్ అందరి కన్నా ఎక్కువగా పాడి రూ.10000 లకు దక్కించుకున్నారు. వేలం పాటలో రూ.5000 వేలు డిపాజిట్ చెల్లించి పాటలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఈఓఆర్డీ కృష్ణప్ప, వేలం పాటదారులు తదితరులు పాల్గొన్నారు.



## తిరుపతి జిల్లా బిజెపి ఇన్చార్జిగా పిడి పార్థసారథి నియామకం



హిందూపురం మేజర్ న్యూస్: తిరుపతి జిల్లా బిజెపి పార్టీ ఇన్చార్జిగా హిందూపురం పట్టణానికి చెందిన పిడి పార్థసారథిని రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా సోమవారం రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు పురందరేశ్వరిని విజయవాడ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో కలసి ఆమెకు పుష్ప గుచ్చాన్ని అందించి శాలువలతో సన్మానించి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఆమె మాట్లాడుతూ మరింత అంకితభావంతో పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించడం జరిగింది. ఈ సందర్భంగా పార్థసారథి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీలో గత 25 సంవత్సరాలుగా కార్యకర్త స్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు పలు బాధ్యతలలో పనిచేసే అవకాశం కల్పించిందని, పార్టీ అభివృద్ధి కోసం పాటుపడుతున్న వ్యక్తులను గుర్తించి రాష్ట్ర పార్టీ అధిష్టానం ఇలాంటి గురుతర బాధ్యతలను ఇవ్వడం చాలా సంతోషకరమని నాకు ఇచ్చిన బాధ్యతలకు నేను నిరంతరం పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని, ఈ నియామకానికి సహకరించిన రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శి కి, రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి కి ,జోనల్ ఇంచార్జ్ శివ నారాయణ కి ,జిల్లా పార్టీ అధ్యక్షుడు జిఎం శేఖర్ కి, ఇతర పార్టీ పెద్దలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు.

## భూమిపై పూర్తి హక్కులు కల్పించండి..

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఎస్సీ కార్పొరేషన్ ద్వారా గతంలో దళిత రైతులకు ఇచ్చిన భూములు పై పూర్తి హక్కులు కల్పించాలని ఎస్సీ కార్పొరేషన్ ఈడీకి బాధిత రైతులతో కలిసి దళిత సంఘం నాయకులు రేకులకుంట రామాంజనేయులు సోమవారం అందజేశారు. రామాంజనేయులు మాట్లాడుతూ జిల్లాలోని గుత్తి నియోజకవర్గం పెద్దొడ్డి గ్రామ దళితులకు 18 మందికి 26 ఎకరాల భూమిని గత ప్రభుత్వ హయాంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వార భూమిని కొనుగోలు చేసి దళితులకు ఇవ్వడం జరిగిందని ఆభూమిపై గతంలో బకాయిలను ప్రభుత్వం రద్దు చేసి భూమి హక్కు పత్రాలు పాస్ బుక్ లు ఇచ్చరని మండల తాసిల్దార్ కార్యాలయం ఆన్లైన్ కూడ ఇచ్చి ఉన్నారని, ప్రస్తుత ప్రభుత్వం భూములను రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని పూర్తి హక్కులు కల్పిస్తామని చెప్పుతున్నందున వాటిని రిజిస్ట్రేషన్ చేయించుకొనుటకు మాకు అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి, రామాంజనేయ, రత్నమ్మ, శివలక్ష్మి, లక్ష్మీదేవి, సుంకమ్మ , సుంకరత్నమ్మ పాల్గొన్నారు.

## ప్రజా తిరుగుబాటును జగన్ రెడ్డి ముందుగానే ఊహించాడు

**– మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి**



పుట్టపర్తి మేజర్ న్యూస్: ప్రజా తిరుగుబాటును జగన్ రెడ్డి ముందే ఊహించి తప్పుకుంటానంటూ కథలు చెబుతున్నారని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జగన్ మోహన్రెడ్డి రాష్ట్రంలో పరిపాలనను, వ్యవస్థలను నిర్వీర్యం చేస్తూ ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించలేకపోగా ఉత్తర కుమార ప్రగల్భాలు పలుకుతున్నాడన్నారు. ఎన్నికల సమయానికి పూర్తిగా మద్యపానం నిషేధం చేసి ఓట్లు అడగడానికి వస్తానని చెప్పిన జగన్ రెడ్డి మద్యపాన నిషేధం చేయకపోగా, నాసిరకమైన బ్రాండ్లు తెచ్చారన్నారు. ఎప్పుడు ఏం మాట్లాడతావో నీకు కూడా అర్థం కాని మానసిక స్థితిలో ఉన్నామని, వాటిలో భాగంగా గతంలో నీవు మాట్లాడిన మాటల్లో 2021లో...నా వెంట్రుక కూడా పీకలేరు అన్నావ్.. 2022లో.. నన్నే నమ్మండి అన్నావ్.. -2023లో.. మిమ్మల్నే నమ్ముకున్నా అన్నావ్... ఇప్పుడు 2024లో.. హ్యాపీగా దిగిపోతా అంటున్నావ్. ఇప్పటికప్పుడు ఎన్నికల్లో దిగిపోవడానికి యెంత మాత్రం ఆలోచించనని జగన్ రెడ్డి చెప్పారన్నారు. అస్తవ్యస్తమైన, దిక్కుమాలిన పరిపాలనపై ప్రజల్లో వస్తున్నా తిరుగుబాటును ముందుగా ఉహించి ఇలా తప్పుకుంటున్నాడన్నారు. ముందే ప్రకటించి తప్పుకుంటే ప్రజలు తరిమి కొడతారనే భయం జగన్ మోహన్ రెడ్డిలో స్పష్టంగా కనపడుతోందన్నారు. దిగిపోయినా సంతోషమే అనడం వెనుకా భారీ కారణం దాగి ఉందనీ,ఈ ఐదేళ్లుగా ప్రజల్ని, ప్రజా వనరుల్ని దోచుకుని దాదాపు రూ.4 లక్షల కోట్లు దోచుకున్నావన్నారు. అసలు నిన్ను ఎప్పుడు గద్దె దించి రాష్ట్రాన్ని బాగు చేసుకుందామా..అని ప్రజలంతా ఎదురుచూస్తున్నారన్నారు.